విలువలకు నిలువెత్తు ప్రతిరూపం నేటి దిన పత్రిక సూర్య

తెలుగు దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 25 | జనవరి | 2025 | పేజీలు : 22

4 లో





# గరం గరంగా గ్రామసభ





- కమలాపూర్ గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి
- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకుల నినాదాలు
- ఉద్రిక్తత గా మారిన గ్రామ సభ
- భారీగా మోహరించిన పోలీసులు
- ఇరు పార్టీల మధ్య తోపులాట
- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై కోడి గుడ్లు, టూమాటలతో దాడి చేసిన కాంగ్రెస్ నేతలు
- ఎమ్మెల్యే కాన్వాయ్ పై చెప్పు విసిరిన మాజీ ఎంపిటిసి
- ప్రజల పక్షాన ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?
- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

2 లో

## పాలనా సౌలభ్యం కోసమే
# మండలాల ఏర్పాటు

మల్లంపల్లి తహసిల్ కార్యాలయంను ప్రారంభించిన మంత్రులు

10 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం నెరవేర్చాం

మంత్రులు సీతక్క, కొండా సురేఖ

ములుగు రూరల్, జనవరి 24( మేజర్ న్యూస్ సూర్య) : మెరుగైన పాలన సౌలభ్యం కోసమే నూతన మండలాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన మల్లంపల్లి మండలానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో తహసీల్దారు కార్యాలయంను ఏర్పాటు చేయగా మంత్రి సీతక్క, పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎంపీ బలరాంనాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్ మిగతా 2లో..

### సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శించుకున్న మంత్రులు సీతక్క, సురేఖ, ఎంపీ బలరాం నాయక్



తాడ్వాయి జనవరి 24మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను మిగతా 2లో..

## గ్రామ సభను సందర్శించిన సిపి



4 లో

# అర్హులందరికీ న్యాయం చేస్తాం

అభివృద్ధి పలాలు అందించడం నిరంతర ప్రక్రియ

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

గణపురం చెల్పూర్ గ్రామాల్లో గ్రామసభలు

కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ రాహుల్ శర్మ,

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు



7 లో

# పాలనా సౌలభ్యం కోసమే మండలాల ఏర్పాటు





మొదటి పేజీ తరువాయి..

డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్, అదనపు కలెక్టర్ మహేందర్ జి, ఆర్డిఓ వెంకటేష్ లతో కలసి ప్రారంభించారు. అదే విధంగా 33 లక్షల నాబార్డ్ నిధులతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ గోదాంను మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లంపల్లికి వచ్చిన మంత్రులు, ఎంపీకి ప్రజలు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. జాతీయ రహదారి 163పై భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రులు పాల్గొని ప్రసంగించారు.

## సమిష్టి పోరాటంతోనే సమస్యల పరిష్కారం

10 సంవత్సరాల మల్లంపల్లి ప్రజల సుదీర్ఘ పోరాటాన్ని గుర్తించి ముఖ్యమంత్రి నూతన మండలం ఏర్పాటు చేశారని, శాసనసభ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో ఇచ్చిన హామిని నెరవేర్చారన్నారు. మల్లంపల్లి గ్రామాల ప్రజల సమిష్టి పోరాట ఫలితంగానే మండల ఏర్పాటు జరిగిందని, రానున్న రోజులలో మల్లంపల్లి మండలంలో శాశ్వత ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను ఎన్నటికీ మర్చిపోలేదని ఇచ్చిన హామీలను అమలు చేస్తామని అన్నారు. నూతన మండల పరిధిలోని ఉమర్ ఖాన్ భూములకు సంబంధించిన విషయంలో జిల్లా కలెక్టర్ తో చర్చించి అర్హులైన పేదలకు భూమి పట్టాలు చేసి అందజేస్తామన్నారు. మండలం లోని అన్ని గ్రామాలలో వివిధ రకాల పంటలు పండిస్తున్న రైతులకు రెండు పంటలు పండించే విధంగా సాగునీరు అందజేస్తామని, మండలంలో మార్కెట్ యాడ్ కోసం ఎంపీ ఫండ్ నుండి 50 లక్షలు కేటాయించాలని మంత్రి సీతక్క ఎంపి బలరాం నాయక్ ను కోరారు. గ్రామాలలో నిజమైన లబ్ధిదారులను గుర్తించడానికి గ్రామసభలను ఏర్పాటు చేశామని, కొందరు కావాలనే అలజడి సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో రైతులు సాగు చేసుకునే భూములకు కాకుండా వ్యవసాయేతర భూములకు కూడా రైతుబంధు అందజేశారని, అలాంటి పరిస్థితి రాకుండా నిజమైన రైతులను గుర్తించి ప్రభుత్వ పథకాలను అందజేయడంతో పాటు రైతుభరోసా ఇస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి ఓట్లకు లింకు పెట్టిందని, బస్ డిపో ఇవ్వాలంటే తమను గెలిపించాలని మభ్యపెట్టి కాలం వెల్లిబుచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం లోనే జిల్లాలో బస్ డిపో, మల్లంపల్లి మండలంను ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నదన్నారు.రాష్ట్రంలో ములుగు జిల్లా పర్యాటకరంగంలో ఎంతగానో అభివృద్ధి చెందుతున్నదని, మల్లంపల్లి మండలాన్ని జేడి మండలం గా నామకరణం చేస్తామని ప్రకటించారు.



## సమ్మక్క సారక్క లాగా పనిచేస్తూ జిల్లాను అభివృద్ధి చేస్తాం : మంత్రి కొండ సురేఖ



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సైతం సుదీర్ఘ పోరాటం అనంతరం తెలంగాణ ప్రజల కల సోనియాగాంధీ నెరవేర్చారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం మంత్రి సీతక్క తాను సమ్మక్క సారలమ్మ లాగా పనిచేస్తూ ముందుకు పోతామన్నారు. ప్రజలు అమాయకులు కారని గతం ప్రభుత్వంలో నాయకులు మోసపురితమైన వాగ్దానాలను నమ్మకనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు పట్టం కట్టారని అన్నారు. రానున్న రోజులలో ములుగు జిల్లా అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, ఎమ్మార్వో విజయభాస్కర్, పిఏసిస్ చైర్మెన్ బొక్క సత్తిరెడ్డి, మల్లంపల్లి జాక్ చైర్మెన్ గోల్కొండ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గరం గరంగా గ్రామసభ



కమలాపూర్ జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమానికి హుజరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్టేజ్ పైకి రావడంతో పక్కనే ఉన్న కాంగ్రెస్ నాయకులు కౌశిక్ రెడ్డి కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్టేజ్ పై కూర్చున్న కౌశిక్ రెడ్డి పైకి కాంగ్రెస్ నాయకులు కోడి గుడ్లు, టమాటా లు విసిరారు. పక్కనే ఉన్న మండల వ్యవసాయ అధికారి రాజకుమార్ పై గుడ్లు పడ్డాయి. కౌశిక్ రెడ్డి వెంట వచ్చిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపైకి కుర్చీలు విసిరారు. ప్రజా పాలన గ్రామసభ లో కొద్దిసేపటి వరకు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. రంగంలోకి దిగిన పోలీసులు ఇరు పార్టీల నాయకులను ఆపే ప్రయత్నం చేశారు. గ్రామ సభ సజావుగా సాగేలా చూడాలని ఇరు పార్టీల నాయకులను ఎంపీడీవో గుండె బాబు కోరడం తో గొడవ సద్దుమణిగింది. అనంతరం అధికారులు అర్హుల జాబితాను చదువుతుండగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కలుగజేసుకొని 100 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి చేతులు దులుపుకుందన్నారు. పథకాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని దుయ్యబట్టారు. కేసీఆర్ ప్రభుత్వంలో 6 లక్షల 50 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఇప్పటివరకు కొత్త రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రజలను ఇంకెంతకాలం మభ్యపెడతారని వారి తరుపున మాట్లాడటానికే ఈ గ్రామ సభకు వచ్చానన్నారు. భూమిలేని ప్రతి ఒక్కరికి ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12000 ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని ఇప్పుడేమో జాబ్ కార్డు కలిగి 20 రోజులు పని చేసినవారికి మాత్రమే ఆత్మీయ భరోసా ఇస్తామని షరతులు పెట్టడం ఏంటని అధికారులను ప్రశ్నించారు. కమలాపూర్ గ్రామంలో 651 మందికి ఇల్లు కట్టుకోవడానికి భూమి లేదని సర్వే లో మీరు చెప్పినప్పుడు 651 మందికి ఆత్మీయ భరోసా కింద 12000 ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. కమలాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అర్హులుగా గుర్తించిన 1440 మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రైతులకు రైతు భరోసా కింద 15000 రూపాయలు ఇస్తామని చెప్పి రెండు సీజన్ లు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందని అన్నారు. ఇలా ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నిస్తే కాంగ్రెస్ గుండాలు దాడులు చేస్తున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. తన ప్రసంగాన్ని అడ్డగిస్తున్న డూప్లికేట్ కాంగ్రెస్ నాయకులను హెచ్చరిస్తున్న బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తన మోచేతి నీళ్లు తాగిన వారే ఇప్పుడు మళ్ళీ అధికార కాంగ్రెస్





పార్టీలో చేరి మొరుగుతున్నారని ఆగ్రహించారు. కొంచం అయిన ఇజ్జతి సిగ్గ ఉండాలే అంటూ మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎందుకు ఇవ్వలేదని ఓ కాంగ్రెస్ కార్యకర్త ప్రశ్నించగా ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు నన్నేదైనా అడిగితే సమాధానం చెప్తానని డూప్లికేట్ గాళ్లకు సమాధానం చెప్పాల్సిన అవసరం తనకు లేదన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్లే బ్రోకర్ గాళ్ళ కారణంగా నిక్సాన కార్యకర్తలు అన్నింట్లో నష్టపోతున్నారన్నారు. టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు తనకు టచ్ లో ఉన్నారని తెలిపారు. గ్రామ సభ నుండి వెళ్ళిపోతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాన్వాయ్ పై కమలాపూర్ మాజీ ఎంపీటీసీ చెప్పులు విసరడం గమనించిన పోలీసులు అక్కడ ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు చెదరగొట్టారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గ్రామసభ నుండి వెళ్లిపోయిన తర్వాత గ్రామ సభను అధికారులు కొనసాగించారు.

## ఓటరు అవగాహన ర్యాలీని విజయవంతం చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 24 మేజర్ న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు శనివారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణం నుండి డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ఓటరు అవగాహన ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. ఈ అవగాహన ర్యాలీలోభూపాలపల్లి ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఆర్డిఓ, సహాయ ఎన్నికల అధికారులు, తహసీల్దార్లు పట్టణ ప్రజలు, విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ర్యాలీ అనంతరం ఐడిఓసి సమావేశపు హాల్లో 11 గంటలకు జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## సీపీఎం మహాసభల గోడ పత్రికల ఆవిష్కరణ




గీసుగొండ జనవరి24 మేజర్ న్యూస్ (సూర్య): సీపీఎం పార్టీ ఆద్వర్యంలో ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో జరిగే బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని సిపిఎం పార్టీ మండల నాయకులు తొగిటి బ్రహ్మాచారి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాలుగవ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను సీపీఎం నాయకులతో కలసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై చర్చించి రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై పోరాటం చేయడం కోసం కార్యాచరణ రూపొందించకానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాంబార్ ఈ వెంకన్న, తోటకూర ఐలయ్య,భోగి నర్సయ్య,బండి కొమ్మలు,ఏపూరి ప్రతాపరెడ్డి,జై వెంకన్న, బండి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలి

### 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్




గీసుగొండ జనవరి 24 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని 16వ డివిజన్ ధర్మారం లో గ్రామ పంచాయితీ ఆఫీసు వద్ద ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ వారి సువిధ కేంద్రంను కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ ప్రారంభించారు. అనంతరం బిజినెస్ కరస్పాండెంట్ కి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ ను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని అన్నారు.ఇది జీరో అకౌంట్ అని,రానున్న కాలంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుకు ఇదే బ్యాంక్ ను అనుసంధానిస్తారు అని తెలిపారు.అంతే కాకుండా ఈ బ్యాంక్ ద్వారా ఎన్నో ప్రయోజనాలున్నాయని అన్నారు.కేవలం రూ.555 కే 10 లక్షల భీమా,రూ.7505 కే 15 లక్షల ప్రమాద భీమా వర్తిస్తుందని, రూ.899 కే 15 లక్షల ఆరోగ్య భీమా అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు బహుళ ప్రయోజనాలు కలిగి ఉన్న ఇట్టి పథకాల ద్వారా లబ్ధి పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలి

**సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన వెంకటాపురం సిఐ బండారి కుమార్, ఎస్ఐ కొప్పుల తిరుపతి రావు**

వెంకటాపురం నూగూరు జనవరి 24 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో శుక్రవారం మండల సిఐ బండారి కుమార్, ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు ల ఆధ్వర్యంలో సూర్య 20 25నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు సూర్య క్యాలెండర్ ఆవిష్కరణలో భాగంగా సిఐ బండారి కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని, సమాజానికి, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పత్రికలకు స్వేచ్ఛ చాలా ముఖ్యమని, వివిధ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులకు, పత్రికలకు స్వేచ్ఛ ఉండాలని అన్నారు ఎవరికి భయపడకుండా నిర్భయంగా, నిస్సంకోచంగా, వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు ప్రజలందరి ఆదరాభిమానాలతో పత్రికా రంగంలో నూతన ఒరవడితో అనతికాలంలోనే విశ్వసనీయమైన సమాచారాన్ని అందించే పత్రికల్లో సూర్యా పత్రిక ఒకటి అని తెలిపారు సూర్య పత్రిక యజమాన్యానికి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సూర్య పత్రిక




సీనియర్ రిపోర్టర్ కొండపర్తి గణేష్ ఉన్నారు.

## స్థానిక ఎన్నికల కోసమే గ్రామ సభల నిర్వహణ



పర్వతగిరి (జనవరి 24) సూర్య న్యూస్: కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు సియం రెవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మరియు రైతులను అబద్దాలతో మళ్ళీమళ్ళీ మోసం చేస్తున్నారని బిఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు అన్నారు. మండల కేంద్రము లోని బి ఆర్ యస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న గ్రామ సభలలో ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు అనే పథకాలను అడ్డం పెట్టుకొని రాజకీయ పబ్బం గడుపుతున్నారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దాటి వేయడానికి పథకాలను అడ్డం పెట్టి స్థానిక ఎలక్షన్లలో ప్రజలు ఓట్లు వేయకపోతే పథకాలు రావు అనే అపోహలు సృష్టిస్తున్నారని వాటి అన్నింటిని ప్రజా క్షేత్రంలో బిఆర్ యస్ పార్టీ పటాపంచల్ చేస్తుందని అన్నారు.మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు మాట్లాడుతూ ఎన్నో అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టి సీఎంగా గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోకి రాగానే ప్రజాపాలనపై దృష్టి పెట్టకుండా కాళేశ్వరం బ్యారేజ్, కవిత అరెస్ట్, సినిమా హీరో అల్లు అర్జున్ వివాదం, కేటీఆర్ ఈ కార్ రేసులో వంటివి వాటిని ప్రజల ముందు షోలు వేస్తూ ప్రజలను మోసగిస్తూ ప్రజాపాలనకు పడక వేస్తూ వచ్చారని అన్నారు. ఇప్పుడు ప్రస్తుతం ఆరు పథకాల పేరుతో గ్రామసభలు నిర్వహిస్తూ అప్లికేషన్ చేసుకున్న వారి పేర్లనే గ్రామ సభల్లో చదివిస్తూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లూనవత్ కమల పంతులు, మాజీ ఏఎంసి డైరెక్టర్ యుగంధర్ రావు,మాజీ సర్పంచులు చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, బానోతు వెంకన్న,బోబ్బాల జనార్దన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు బరిగల విజయ,కంటేం యాకాంతం,చింతల శ్రీనివాస్,బర్ల రాజశేఖరరెడ్డి, బోట్ల భాస్కర్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం యాజమాన్యం నెరవేర్చాలి

### బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి




గణపురం రూరల్ జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య: ఆర్టిజన్ ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, యాజమాన్యం నెరవేర్చాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చెల్పూర్ కాకతీయ ధర్మల్ ప్రాజెక్టులో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు కేటీపిపి జేఏసీ చైర్మన్ కన్వీనర్లు అల్లం ఓదెలు, బీరెల్లి రాజు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు బిజెపి ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి లు సంఘీభావం తెలిపారు. అనంతరం కీర్తి రెడ్డి మాట్లాడుతూ వీరి న్యాయమైన డిమాండ్ల నుఈ రాష్ట్ర ప్రభుత్వం జెన్ కో యజమాన్యం వెంటనే అమలు చేయాలని ఆర్టిజన్ల సమస్యలపై భారతీయ జనతా పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు నాయకులు పూర్ణచందర్, నరేందర్, రమేష్ సాయి, రాజశేఖర్ కృష్ణారెడ్డి, శివ,వేణు రాజు, రాకేష్ రెడ్డి తదితరు పాల్గొన్నారు.




# చిన్న జాతర అని చిన్నచూపు వద్దు




### భక్తులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి
### జాతరలో అన్నిశాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలి
### మంత్రులు కొండ సురేఖ, సీతక్క

తాడ్వాయి, జనవరి 24 ( మేజర్ న్యూస్ సూర్య) : ఫిబ్రవరి 12 నుండి 15 వరకు జరిగే మినీ మేడం జాతరపై సంబంధిత అధికారులు చిన్న చూపు చూడవద్దని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ, పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం మేడారంకు వచ్చిన మంత్రలు కొండ సురేఖ , సీతక్క, ఎంపీ బలరాంనాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లకు పూజారులు డోలు వాయిద్యాలతో ఘనస్వాగతం పలుకగా సమ్మక్క సారలమ్మలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెడ్డిగూడెంలోని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ క్వార్టర్ ను, చిలుకలగట్టు వద్ద బీటీ ఆఫీసర్ క్వార్టర్ లను వారు ప్రారంభించారు. అనంతరం రానున్న శ్రీ మేడారం సమక్క సారలమ్మ చిన్న జాతరకు పురస్కరించుకొని పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ, పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తాడ్వాయి





ఐటి డి ఏ గెస్ట్ హౌస్ లో దేవాదాయ శాఖ కమిషనర్ ఈ. శ్రీధర్, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పీ శభరీష్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ మినీ మేడం జాతరలో దాదాపు 40 లక్షలకు పైగా భక్తులు అమ్మవార్లను దర్శించుకునే అవకాశం ఉందని, ఈ సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మినీ మేడం జాతర అని చిన్నచూపు చూడకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో నిమగ్నమవ్వాలని సూచించారు. ముఖ్యంగా పారిశుద్ధ్య పనులు, గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు, నిరంతరం విద్యుత్ సరఫరా, త్రాగునీరు సరఫరా చేయాలని అన్నారు. మహా జాతర సందర్భంగా జరిగిన చిన్న చిన్న సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశం లో ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి, అసిస్టెంట్ కమిషనర్ సునీత, ఈ ఓ రాజేందర్, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, ఇంజనీరింగ్, ఐటిడిఎ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో మంత్రుల పర్యటన సందర్భంగా జిల్లా ఎస్పీ శబరీష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సంక్షేమ పథకాల లబ్ధిదారి ఆన్లైన్ ఎంట్రీని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ లు

జఫర్ ఘడ్, జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య: శుక్రవారం ప్రజా పాలన గ్రామసభల అనంతరం సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఆన్లైన్ ఎంట్రీ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తుండగా జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) పింకేష్ కుమార్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)రోహిత్ సింగ్,లు కష్టకంగా సందర్శించి తనిఖీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మికంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు ఆన్లైన్ ఎంట్రీ ప్రక్రియ జరుగుతునందున ఆపరేటర్ లకు తగు





సూచనలు ఇవ్వడం చెయ్యడం జరిగింది. ఏ ఒక్క లబ్ధి దారుడి వివరాలు తప్పుగా ఎంటర్ చెయ్యకూడదు అని మార్గదర్శకాలు మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుమన్, తాసిల్దార్ శంకరయ్య, పాటు పంచాయతీ రాజ్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు



## గ్రామ సభను సందర్శించిన సిపి



వర్ధన్నపేట, జనవరి 24 ,మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామసభను శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సభ ఏర్పాట్లతోపాటు పోలీస్ బందోబస్త్ ను సిపి పరిశీలించారు. అనంతరం సభకు వచ్చిన గ్రామస్తులతో పోలీస్ కమిషనర్ ముచ్చడించారు. ఈ కార్యక్రమం లో వర్ధన్నపేట సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ రావు,ఎస్. ఐ చందర్, ఎం.పి.డి.ఓ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## విలువలకు నిలువెత్తు ప్రతిరూపం నేటి దిన పత్రిక సూర్య



హనుమకొండ, జనవరి 24, మేజర్ న్యూస్: విలువలకు నిలువెత్తు ప్రతి రూపం నేటి దిన పత్రిక సూర్య అని డాక్టర్ ఎం. తరుణ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ లోని చక్రవర్తి ఆసుప్రతిలో సూర్య 2025 క్యాలెండర్ ను సూర్య ఉమ్మడి బ్యూరో చీఫ్ బచ్చు పురుషోత్తం, ములుగు సూర్య జిల్లా ప్రతినిధి అంకం వినయ్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ ఎం. తరుణ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సూర్య దిన పత్రిక విలువలతో కూడిన వార్తలతో సమాజానికి దిశా నిర్దేశం చేస్తుందన్నారు. సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని చెప్పారు.

## కడియం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి అరెస్ట్

జఫర్ గడ్, జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య: స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై ఇన్స్టాగ్రామ్ లో ఈనెల 21 న సాయంత్రం 6 గంటల సమయంలో అనుచిత వాఖ్యలు చేసి దుర్భాషలు ఆడుతూ అసభ్య పదజాలతో దూషిస్తూ వీడియో తీసి పోస్ట్ చేయగా కడియం మనోభావాలని, ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసిన వర్ధన్నపేట మండలం రామావరం గ్రామానికి చెందిన కుక్కల పరుశరాములు పై కడియం అభిమాని జఫర్గడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా బుధవారం ఎస్ఐ బాణోతు రామ్ చరణ్ కేసు నమోదు చేయగా వర్ధన్నపేట సీఐ కొమ్మూరి శ్రీనివాసరావు శుక్రవారం అరెస్టు చేసి జైల్ కు పంపనైనది, ఎవరైనా ఇతర వ్యక్తుల మనోభావాలనీ, ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా సోషల్ మీడియాలో విడియోలు పోస్ట్ చేస్తే కఠినమైన చర్యలు ఉంటాయని సిఐ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై రామ్ చరణ్ లు తెలిపారు.

# విభిన్న రంగాల్లో బాలికలదే ప్రథమ స్థానం

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ , జనవరి 24 ,మేజర్ న్యూస్ సూర్య: విభిన్న రంగాల్లో బాలికలు రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తున్నారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ లోని అంబేద్కర్ భవన్ లో జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కేంద్రంలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో-భేటీ పడావో దశాబ్ది ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బాలికల్లోని సృజనాత్మకతను వెలికి తీసే విధంగా చాలా మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. రాణి రుద్రమదేవి పాలించిన జిల్లా ఇది అని పేర్కొన్నారు. జిల్లాలో ఎంతోమంది మహిళా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారని తెలిపారు. మహిళా ఐఏఎస్ లు జిల్లాలోనే అధికంగా పనిచేశారని చెప్పారు. మహిళలు ఏ విషయంలోనూ తక్కువ కాదు అని, విభిన్న రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలే ప్రథమ స్థానం సాధిస్తున్నారని అన్నారు. సమాజంలో ఏదైనా కలుషితం కావచ్చు గాని ఒక్క తల్లి ప్రేమ మాత్రం ఎప్పుడు కలుషితం కాలేదన్నారు. ఆడపిల్లలకు తండ్రి పైనే ఎక్కువగా ప్రేమ ఉంటుందన్నారు. బాలికలకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి లింగ వివక్షతను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. బాలికలను చదువు, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో ప్రోత్సహించాలన్నారు వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వాలు, ప్రజల సహకారంతోనే అన్ని కార్యక్రమాలు సక్సెస్ అవుతాయన్నారు. సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఎంతో ప్రాధాన్యత ఉండేదన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ప్రాముఖ్యతను తెలియజేస్తూ బాలికలు చాలా మంచి ప్రదర్శనను ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చిన్న కుటుంబాలుగా మారిపోయాయని, తల్లిదండ్రులు బాలికలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. బాలికలు జాగ్రత్త అని చెప్పడమే కాకుండా బాలురకు బయటకు వెళ్ళినప్పుడు మీరు బాలికల జోలికి వెళ్ళొద్దనే విషయాన్ని తల్లిదండ్రులూ తెలియజేయాలన్నారు. ఆధునిక యుగంలో పురుషులతో పాటు బాలికలు, మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నారన్నారు. బాలికలు కాన్ఫిడెన్స్ ని పెంపొందించుకొని ముందుకెళ్లాలన్నారు. బాలికలు, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సమాజంలో లింగ వివక్షతను రూపుమాపాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని తొలుతా రాజస్థాన్ రాష్ట్రంలో ప్రారంభించారని పేర్కొన్నారు. దేశంలో బాలికల నిష్పత్తి తగ్గుతున్న నేపథ్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని తీసుకువచ్చారన్నారు. జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాలికలు చదువులు, వివిధ రంగాల్లో జాతీయస్థాయిలో ర్యాంకులు సాధిస్తున్నారని అన్నారు. క్రమశిక్షణ, కష్టపడే తత్వంతో బాలికలు వివిధ రంగాల్లో ముందంజలో నిలుస్తున్నారని అన్నారు. బాలికలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, చుట్టుఉన్న వారు ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. బాలికలు క్రమశిక్షణ, పట్టుదలతో ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు, ఆస్ట్రోనాట్స్ కాగలుగుతున్నారని పేర్కొన్నారు. బాలికలందరికీ జాతీయ బాలిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. డిఈవో డి. వాసంతి మాట్లాడుతూ బాలికలు మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండాలన్నారు. అన్ని రంగాల్లో బాలికలు, మహిళలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. చదువులోనూ బాలికలు ప్రతిభను చాటాలన్నారు. మానసిక దృఢత్వంతో పాటు శారీరకంగానూ ఫిట్ గా ఉండాలన్నారు. డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ విభిన్న రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. వైద్య పరంగా జిల్లాలో మహిళలకు వివిధ వైద్య సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. 57వ డివిజన్ కార్పొరేటర్ నల్ల స్వరూప రాణి మాట్లాడుతూ మహిళలు మరింత రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థల విద్యార్థినులు అద్భుతంగా సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. పాటలు పాడడంతో పాటు వివిధ గీతాలకు నృత్యప్తదర్శనలు చేసి అలరించారు. విద్యార్థినుల ఆటాపాటలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యా, సాంస్కృతిక, క్రీడా విభాగాలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు అతిథుల చేతుల మీదుగా శాలువాలు, ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బాలికల సంరక్షణ చట్టం నియమాలు, లింగ నిర్ధరణ చేస్తే చట్ట ప్రకారం తీసుకునే చర్యల గురించి తెలిపే పోస్టర్స్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ ఇ.వి. శ్రీనివాస్ రావు, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆర్జెడీ ఝాన్సీ లక్ష్మీబాయి, చైల్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ సుధాకర్, రాజేంద్రప్రసాద్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సౌరం ప్రవీణ్ కుమార్, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు.









# మహిళా సాధికారత కోసం బాలికలు చురుకుగా వ్యవహరించాలి

### వరంగల్ ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబా

వరంగల్ లీగల్ జనవరి 24 మేజర్ న్యూస్ (సూర్య): మహిళా సాధికారత కోసం బాలికలు విజ్ఞానవంతులై చురుకుగా వ్యవహరించాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవా సంస్థ చైర్మన్ వి బి నిర్మల గీతాంబా అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవా సంస్థలు సంస్థ భవనంలో శుక్రవారం సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో వరంగల్ హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు న్యాయ సేవా సంస్థ చైర్మన్లు వి బి నిర్మల గీతాంబా ,సిహెచ్ రమేష్ బాబులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ క్రమంలో వరంగల్ ప్రధాన న్యాయమూర్తి విబి నిర్మల గీతాంబా జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాలికలందరికీ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం మాట్లాడుతూ ఆడపిల్లలకు తమ హక్కుల గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. లింగ వివక్షను రూపుమాపడానికి, మహిళా సాధికారత కోసం సమాజంలోని బాలికలందరూ విజ్ఞానవంతులై, చురుకుగా వ్యవహరించాలని సూచించారు. బాల్యవివాహాలను నిరోధించి, హింస నుంచి బాలికలను రక్షించడానికి కుటుంబం, మిత్రులు, ఉపాధ్యాయులు అంతా కృషి చేయాలని సూచించారు. బాలికలపై ఎటువంటి అత్యాచారాలు జరిగినా, వేధింపులకు గురైనా 1098, 100, 9391907362 నెంబర్లకు సమాచారం అందిస్తే సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు చేపడతారని తెలిపారు. అనంతరం హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు మాట్లాడుతూ బాలికా సంరక్షణ కోసం న్యాయ సేవాధికార సంస్థలు కృషి చేస్తాయని, ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతలను న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ప్రతి పాఠశాలలో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేస్తామని, ప్రతి నెలలో ప్రతి పాఠశాలను ఒకసారి సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం డిప్యూటీ పోలీస్ కమిషనర్ సలీమా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వారితో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు నిర్మోహమాటంగా తల్లిదండ్రులకుగాని, ఉపాధ్యాయులకు గాని, దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో గాని లేదా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి సలహాలు, సూచనలను పొందాలన్నారు. అనంతరంవరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు, న్యాయమూర్తులు యం.సాయి కుమార్, క్షమాదేశ్ పాండే బాలికలకు విద్య, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వరంగల్ న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా బాలలకు ఉచిత న్యాయ సహాయ గోడ పత్రికలను న్యాయమూర్తులు, డిప్యూటీ పోలీస్ కమిషనర్ సలీమా, సి.డబ్ల్యూ.సి. చైర్పర్సన్ వసుధ, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ మాతంగి రమేష్ బాబు విడుదల చేశారు. చిన్నపిల్లల అక్రమ రవాణా బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలకు సంబంధించిన లఘు చిత్రాలను ప్రదర్శింపజేశారు. ఈ కార్యక్రమంలో షీ టీం, భరోసా, ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్స్ సుజాత, సువర్ణ, వెంకన్న, విద్యాశాఖ నుండి సుభాష్, వరంగల్ హనుమకొండ జిల్లాల పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినులు బాలల సంరక్షణ విభాగంలో పనిచేయుచున్న వివిధ స్థాయిల అధికారులు తదితరులు పాల్గొన్నారు.








# జిల్లాలో క్రీడాభివృద్ధికి చర్యలు

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ, జనవరి 24 ,మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో క్రీడాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పి. ప్రావిణ్య తెలిపారు. శుక్రవారం హను మకొండ కలెక్టరేట్లో క్రీడల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వరంగల్ మున్సిపల్ మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ డివైఎస్ఓ గుగులోత్ అశోక్ కుమార్, వివిధ క్రీడా సంఘాల నాయకులతో క్రీడాభివృద్ధి పై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్ఎస్ లోని బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం, జిమ్నాస్టిక్ హాల్, స్విమ్మింగ్ పూల్ రిపేరింగ్ పనులు, మౌలిక వసతులపై చర్చించారు. కొత్తగా నిర్మిస్తున్న రెజ్లింగ్ హాల్, కబడ్డీ హాల్ పనులపై సమీక్షించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో జేఎన్ఎస్ లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని చర్చించారు. అలాగే మున్సిపల్, కుడా ఆధ్వర్యంలో జరుగుతున్న పనులపై సమీక్షించారు. క్రీడా అవసరాలు కావాల్సిన ఫండ్స్ తీసుక రావడానికి కావలసిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వరదరాజేశ్వరరావు, సారంగపాణి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ రమేష్ రెడ్డి, కుడా అధికారులు, ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన భవిష్యత్తు కోసం పొదుపు తప్పనిసరి

## సొసైటీ డైరెక్టర్ తండా నరసయ్య

## డిపాజిట్ పొదుపులపై రైతులకు

## అవగాహన కల్పించిన బ్యాంక్ అధికారులు



నెల్లికుదురు జనవరి 24మేజర్ న్యూస్(సూర్య): రోజురోజుకు పెరిగిపోతున్న ఖర్చులనుదృష్టిలో పెట్టుకొని మెరుగైన భవిష్యత్తు కోసం పొదుపు తప్పనిసరిగా చేయాలని సొసైటీడైరెక్టర్ తండా నరసయ్య అన్నారు.శుక్రవారం నరసింహుల గూడెం గ్రామంలోడిసిసి బ్యాంక్ లిమిటెడ్ కేసముద్రం బ్రాంచ్ అధికారులతో కలిసి శ్రీరామగిరి సొసైటీసిబ్బంది కొత్త డిపాజిట్ స్కీం ల గురించి రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం వారు మాట్లాడుతూప్రతి ఒక్కరు వీలైనంత పొదుపు చేసిభవిష్యత్తులోఆనందంగా గడపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఈవోకత్తుల వెంకన్న,డైరెక్టర్ తండ నరసయ్య గౌడ్, శ్రీరామ్,రంజిత్ కుమార్ తదితరులు ఉన్నారు.

# సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శించుకున్న మంత్రులు సీతక్క, సురేఖ, ఎంపీ బలరాం నాయక్

మొదటి పేజీ తరువాయి..

శుక్రవారం రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, పర్యావరణ,అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ, ఎంపీ బలరాంనాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్, జిల్లా ఎస్పీ శబరిష్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్ర,కలిసి అమ్మవార్లను దర్శించుకున్నారు. ముందుగా వారికి గిరిజన సాంప్రదాయం ప్రకారం పూజారులు డోలు,సన్నాయి వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవార్లకు పసుపు,కుంకుమ,సీరె, సరే పూలు,పండ్లు, గాజులు సమర్పించి మొక్కులు చెల్లించారు. అనంతరం వారిని దేవాదాయ శాఖ, పూజరులు శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు,ఈవో రాజేందార్,పూజరుల సంఘం అధ్యక్షులు జగ్గారావు,





దేవాదాయశాఖ అధికారులు,పూజారులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన వారికే సంక్షేమ పథకాలు అందుతాయి

## రుద్రారం గ్రామ సభలో అదనపు కలెక్టర్.... అశోక్ కుమార్

## తాడిచర్ల ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అనర్హుల పేర్లు..?

## ప్రజాపాలనలో ధరఖాస్తులు ఇచ్చిన అర్హల పేర్లు గల్లంతు

## అయోమయంలో నిరుపేదలు

మల్హార్, జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య : అర్హులైన వారికే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు, రైతు బరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని రుద్రారం, తాడిచెర్ల, పెద్దతూండ్ల గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలను అధికారులు నిర్వహించారు. రుద్రారం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ హజరై గ్రామ సభ నిర్వాహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియ అని సూచించారు. పేర్లు రాని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని ఎలాంటి అపోహలకు గురి కావద్దని అన్నారు. అలాగే మండల కేంద్రమైన తాడిచర్ల లో జరిగిన గ్రామ సభలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అనర్హుల పేర్లు వచ్చి అర్హులైన తమ పేర్లు గల్లంతు అయ్యాయని పలువురు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో ధరఖాస్తులు చేసుకోని పలువురు లబ్ధిదారులను పంచాయతీ సిబ్బంది ఇంటింటికి సర్వే నిర్వహించి తమ సొంత ఇంటి స్థలంలో ఫోటోలు సైతం తీశారని ఐనా తమ పేర్లు జాబితాలో రాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. సొంతంగా పక్క సిసి బిల్డింగ్ లు, గృహలు ఉన్న వారి పేర్లు వచ్చి తమ పేర్లు రాకపోవడం వెనుక మతలబు ఉన్నట్టు ఆరోపణలు



వినిపిస్తున్నాయి. దీనిపై పూర్తిస్థాయిలో పక్కగా సర్వే నిర్వహించి ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని పలువురు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండడంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం జాబితాలో పేర్లు రాని వారు మళ్లీ ధరఖాస్తులు చేసుకోనున్నట్లు పేర్కొంటున్నారు. ఏదేమైనా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా ధరఖాస్తులు పెట్టుకున్న వారి పేర్లు చదువుతున్నామని అనడం సరికాదన్నారు. నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి అవినాష్, తహసీల్దార్ కె రవి కుమార్, ఎంపీడీవో శ్యాం సుందర్, పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, తాజా మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, మాజీ సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు మల్లికార్జున్, ఛరణ్, సతీష్, రెవెన్యూ, పోలీసు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.





# అర్హులందరికీ న్యాయం చేస్తాం

**అభివృద్ధి ఫలాలు అందించడం నిరంతర ప్రక్రియ**

**పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**గణపురం చెల్పూర్ గ్రామాల్లో గ్రామసభలు**

**కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ రాహుల్ శర్మ, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు**





గణపురం,జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య:సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ లు అన్నారు. శుక్రవారం మండలంలోని గణపురం లో నిర్వహించిన గ్రామ సభలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరుకాగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు పాల్గొన్నారు. చెల్పూర్ లో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే తో పాటు కలెక్టర్ రాహుల్ శర్మ లు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ లు మాట్లాడుతూ జనవరి 26 నుండి ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి గత మూడు రోజులుగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లిస్టు లో పేర్లు లేనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజాపాలన, కులగణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతో పాటు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేయబడిన లబ్ధిదారుల వివరాలను గ్రామసభలలో ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ వార్డు, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద కూడా అతికించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలులో భాగంగా అర్హులైన వారందరిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, ఇందిరమ్మ ఇళ్లు మొదటి దశలో సొంత స్థలం ఉన్న వారికి ఇస్తున్నట్లు తెలిపారు. తరువాతి దశలో భూమి లేని వారికి ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఆర్ డి ఓ రవి,తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్ భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ గణపురం పిఎసిఎస్ చైర్మన్ కన్నె బోయిన కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులు ఉమ్మల్ల విజేందర్, ముక్కెర హేమంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అధిక దిగుబడికి అఖండ

**మారుతున్న వాతావరణానికి అనుకూలంగా విత్తనాలు వేసుకోవాలి**

**రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు**




రేగొండ,జనవరి 24,మేజర్ న్యూస్ (సూర్య): రైతులు నాణ్యమైన మిర్చి అధిక దిగుబడిగా సాధించాలంటే అఖండ విత్తనాలను వాడాలని,మారుతున్న వాతావరణానికి అనుకూలంగా అధిక వైరస్ వంటి తెగుళ్లను తట్టుకొని నిలబడే మిర్చి విత్తనాలను రైతులు సాగు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. విమల్ సీడ్స్ వారి అఖండ 999 అనే నూతన మిర్చి వంగడాన్ని మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన ఊకంటి రఘుపతి రెడ్డి రైతు తన వ్యవసాయ క్షేత్రంలో సాగు చేస్తున్నారు.మిర్చి పంట అధిక పూత,అధిక కాత కాయడంతో ఆ వ్యవసాయ క్షేత్రాన్ని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుకూలంగా మిర్చి వంగడాలను ఎంచుకోవాలని, కొత్త సాంకేతికతతో తయారయ్యేటు వంటి విమల్ సీడ్స్ వారి అఖండ 999 అనే వంగడం వాడాలన్నారు. పరకాలలోని మల్లికార్జున ట్రేడర్స్,ఓంకారశ్వర ట్రేడర్స్ ఎర్రం లక్ష్మణ్,ఎర్రం నాగసత్యనారాయణ ల ద్వారా విక్రయించిన విత్తనాలను రైతు పెట్టడం జరిగిందన్నారు.ఈ మిర్చి పంట బాగా పూత, ఖాతా, కాసిందని అన్నారు. ప్రస్తుతం మిర్చి పంటలో వచ్చేటువంటి తెగుళ్లను తట్టుకొని పెద్ద మొత్తంలో చెట్లకు అధిక మిరపకాయలు పడ్డాయని, అధిక దిగుబడి సాధించవచ్చని,రైతుకు అధిక దిగుబడి వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మిర్చి పంట, ఇతర పంటలు వేసేటువంటి రైతులు కూడా నూతన సాంకేతికతతో వచ్చేటువంటి వంగడాల వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి బాగా దిగుబడి వచ్చే విధంగా ఉన్నట్లయితేనే అటు వంటి నూతన రకాలను కొను గోలు చేసి వేసుకో వాలన్నారు. చుట్టుప్రక్కల నుండి వచ్చిన టువంటి సుమారు 680 మంది రైతులతో మాట్లాడి వారి అభి ప్రాయాలను తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో విమల్ సీడ్స్ మేనేజర్ అమ్మి రెడ్డి రాజు, విమల్ సీడ్స్ ఎండిఓ లు కొడారి రాజు, నాగుర్ల విక్రమ్,రైతులు తదితరులు పాల్గొన్నారు.





# దరఖాస్తు చేసుకోండి ఇవ్వకపోతే చూసుకుందాం

**ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు**

**గ్రామసభలో ప్రజల పక్షాననిలిచిన ఎమ్మెల్సీ**

నెల్లికుదురు జనవరి 24మేజర్ న్యూస్(సూర్య): ప్రభుత్వం ఇస్తామంటున్నరైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన వారుజాబితాలో లేకుంటే దరఖాస్తు చేసుకోండి,అప్పటికి ఇవ్వకపోతే ప్రభుత్వం సంగతి చూసుకుందాంఅని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు అన్నారు.శుక్రవారం మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో ప్రజా పాలనలో భాగంగానిర్వహించిన గ్రామ సభలో ఎమ్మెల్సీ రవీందర్రావు పాల్గొని మాట్లాడుతూ జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు అమలు చేస్తామనిఅంటూనేలబ్ధిదారుల జాబితాలో అర్హులైన వారి పేర్లు లేకపోవడంబాధాకరమని అన్నారు.అర్హులైన వారి పేర్లు లేకపోవడంతో తిరిగి దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తు చేసుకోమన్నా చేసుకోలేదని వారికి కారణాలు దొరకనియవద్దని అన్నారు.అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని,అప్పటికి ప్రభుత్వం అర్హులైన వారికి ఇవ్వకపోతేప్రభుత్వంపని పడదామని అన్నారు.మీ పక్షాన నేను నిలబడి ప్రభుత్వంతో పోరాడడానికి సిద్ధంగా ఉన్నానని ప్రజలకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమం లో ఎం పి ఓ పద్మ,ఆర్ ఐఅబ్దుల్ రహమాన్,గ్రామ స్పెషల్ ఆఫీసర్ యాకయ్య,పంచాయతీ కార్యదర్శులు కడారి ఉమేష్, మణిదీప్,ఏఈఓ మణికంఠ,పిఎసిఎస్ డైరెక్టర్ తండానరసయ్య,మాజీ ఎంపీటీసీ వేశాల కృష్ణయ్య,లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ శాఖ చైర్మన్ ,బండి గుట్టయ్య,నవీన్,రామకృష్ణ,జెల్ల రమేష్,తదితరులు ఉన్నారు.

# ఆడపిల్లలు భారం కాదు.. భవితకు సోపానం

బాలిక విద్యతో సమాజాభివృద్ధి

బాలబాలికలను తల్లిదండ్రులు సమానత్వంతో చూడాలి

ఆడపిల్లల చదువును ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపకూడదు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, జనవరి 24, మేజర్ న్యూస్ సూర్య: ఆడపిల్లలు భారం కాదని.. భవితకు సోపానమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం, బేటీ బచావో - బేటీ పడావో పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి, మిషన్ శక్తి - సామర్థ్య (మహిళా సాధికారత కేంద్రం) పోస్టర్లను ఆవిష్కరించి, జాతీయ బాలిక దినోత్సవ నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రథమంగా జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బాలికలు నిత్యం ఎదుర్కొనే సమస్యలను అధిగమించి, జీవితంలో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. భ్రూణ హత్యల నిర్మూలనకు పుట్టిన ఆడబిడ్డకు రక్షణ కల్పించేందుకు పీసీపీఎన్డీటీ యాక్ట్ ఉందని, ఎవరైనా సరే లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తూ బాలికల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఆడపిల్లకు మెరుగైన విద్యను అందించటం కోసం కేజీబీవీలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మహిళా ఉపాధ్యాయులు కనిపెట్టుకొని ఉంటున్నారని తెలిపారు.అదే విధంగా బాలికల రక్షణార్థం బాల కార్మిక చట్టం, పోక్సో యాక్ట్, బాల్య వివాహాల నిషేధ చట్టం, వరకట్న నిషేధ చట్టం, గృహ హింస చట్టం ఉందని, ఒకవేళ ఎవరైనా ఈ చట్టాలను అతిక్రమిస్తే జామీను లేకుండా క్రిమినల్ కేసులు నమోదవుతాయని పేర్కొన్నారు. పని ప్రదేశంలో మహిళలు లైగింక వేధింపులకు గురికాకుండా మహిళా సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా పనిచేసే చోట మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ప్రతి ఆడపిల్ల పుట్టుక నుంచి ఉన్నత స్థాయికి చేరుకునే వరకు ఈ చట్టాలు నిరంతరం వారికి రక్షణ కల్పించేందుకు తోడ్పాటునందిస్తాయని, ఎటువంటి ఆందోళన చెందవద్దని, మహిళలు , బాలికలకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించేందుకు ఈ సఖి కేంద్రాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే 1098 సహాయక నంబర్ లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. మహిళా, అభివృద్ధికి అలాగే మహిళలతోనే అభివృద్ధికి ఎంతో వ్యత్యాసం ఉందని, ఇప్పుడు అన్ని రంగాల్లో మహిళలే ఉన్నారని, మహిళలతోనే అభివృద్ధి అయితే మరింతగా సమాజాభివృద్ధిలో చైతన్యం కలిగిస్తుందని వివరించారు.తల్లిదండ్రులు బాలలను, బాలికలను సమనత్వంతో చూడాలని, ఆడపిల్లల చదువును ఎట్టి పరిస్థితుల్లోనూ మాన్పించవద్దని, వారికి ఉన్నత







విలువలతో కూడిన విద్యను అందించి, గొప్ప స్థానంలో నిలబెట్టాలని కోరారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ ఆడపిల్లలు శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు ఎవరెస్ట్ శిఖరాన్ని కూడా అధిరోహిస్తున్నారని, అలాగే బాలుడు చదివితే కుటుంబం బాగుంటుంది.. అదే బాలిక చదువుకుంటే సమాజం బాగుంటుంది. దేశం బాగుంటుందనే నినాదాన్ని ఆనాడే మహాత్మ గాంధీ చెప్పారని వెల్లడించారు. ఆడపిల్లలు పట్టుదలతో చదువుకొని ఉన్నతంగా ఎదగాలని, ఎవరిపై కూడా ఆధార పడకుండా ఆర్థిక స్వతంత్రత కలిగి ఉండాలని తెలిపారు.అనంతరం జాతీయ బాలికల దినోత్సవం నేపథ్యంలో వివిధ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాస రచన, ఆటల పోటీలు, తదితరాల్లో పాల్గొని, గెలిచిన విద్యార్థినులకు బహుమతులను ప్రదానం చేశారు.అంతకు ముందు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు చేసిన నృత్య ప్రదర్శనలు, పాడిన పాటలు, పద్యాలు, ఇచ్చిన సందేశాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి.అలాగే బాలిక వివాహాలు, బాల కార్మికులు, బాలికలపై లైంగిక వేధింపులు, మానవ అక్రమ రవాణా చట్టాలపై చైల్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ రవి కుమార్ అవగాహన కల్పించారు. అదే విధంగా సంతకాలను సేకరించారు.కార్యక్రమంలో డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఆర్డీఏ వసంత, డీఈఓ రమేష్, జీసీడీఓ గౌసియా బేగం, డీసీపీఓ రవికాంత్, సీడీపీఓలు రమాదేవి, సత్యవతి, ఐసీడీఎస్ సూపర్వైజర్ లు, పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.





## వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి

వర్ధన్నపేట, జనవరి 24, మేజర్ న్యూస్ సూర్య: వెస్ట్ జోన్ పరిధిలోని వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ ను శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలతో పాటు సిబ్బంది నివాసగృహాలు, సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును సీపీ అడిగి తెలుసుకున్నారు. సిపి వెంట పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.






## లబ్ధిదారుల దరఖాస్తు ఫారాలను ఆన్లైన్లో

# పక్కాగా నమోదు చేయాలి

### వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

రాయపర్తి జనవరి 24 (మేజర్ న్యూస్ సూర్య) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గ్రామసభలలోని లబ్ధిదారుల దరఖాస్తు ఫారాలను ఆన్లైన్లో పక్కగా నమోదు చేయాలని వరంగల్ రూరల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా గ్రామ సభలో లబ్ధిదారుల నుండి వచ్చిన దరఖాస్తు ఫారాల ఆన్లైన్ ఎంట్రీ కేంద్రాలను ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గ్రామసభల్లో రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ అభయ భరోసా పథకాలపై లబ్ధిదారుల నుండి వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తు ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు ప్రజలకు గ్రామ సభ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేసి ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించాలన్నారు ఆమె వెంట జడ్పీ సీఈవో మరియు ఇందిరమ్మ ఇండ్ల స్పెషల్ ఆఫీసర్ రామ్ రెడ్డి



మండల స్పెషల్ ఆఫీసర్ నాగమణి నియోజకవర్గ ఇన్చార్జి సంధ్యారాణి తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ తదితరులు పాల్గొన్నారు





# సినాప్సిస్ వారి ఆర్థిక సహాయంతో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ అనే సంస్థ ద్వారా స్కూల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రోగ్రాం




వెంకటాపురం నూగూరు జనవరి 24 సూర్య మెజర్ న్యూస్: వెంకటాపురం మండలంలో జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్ నందు సినాప్సిస్ వారి ఆర్థిక సహాయంతో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ అనే సంస్థ ద్వారా స్కూల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రోగ్రాంలో భాగంగా ములుగు జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన వెంకటాపురం మండలంలోని జడ్పీ ఎస్ఎస్ స్కూల్ వెంకటాపురం పాఠశాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేయడం జరిగింది. దీనిలో భాగంగా పాఠశాలకు 10 కంప్యూటర్ల తో కూడిన కంప్యూటర్ ల్యాబ్ సైన్సు పరికరాలతో కూడిన సైన్స్ ల్యాబ్ ను పాఠశాలలో విద్యార్థుల పఠనాభివృద్ధిని మెరుగుపరచడానికి లైబ్రరీ పుస్తకాలను విద్యార్థులకు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకుంటకు క్రీడా సామాగ్రిని పాఠశాల విద్యార్థిలకు 30 బెంచీలు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ ద్వారా వెనుకబడిన విద్యార్థుల కొరకు దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు చేరుకునే విద్యార్థుల సౌకర్యార్థం 20 సైకిళ్లను, నీటి కొరతను దృష్టిలో పెట్టుకుని ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను పాఠశాల సుందరీ కరణం లో భాగంగా పాఠశాలకు పెయింటింగ్ ను గోడలకు చక్కటి బొమ్మలు వేయించుట జరిగింది.అదేవిధంగా బాల బాలికల మూత్రశాలలు మరమ్మత్తులు చేయించుట జరిగింది. బాలికల అవసరాల కొరకు హెల్త్ అండ్ ఐజిన్ కిట్స్ ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే శ్రీ తెల్లం వెంకట్రావు ,ఎమ్మెల్సీ అలుగుబల్లి నర్సిరెడ్డి ,సినాప్సిస్ సంస్థ నుండి కే నరేంద్ర సీనియర్ మేనేజర్ సైట్ లీడర్ విజయ్ సినాప్సిస్ హెడ్ అదే విధంగా యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ మేనేజర్స్ భాను ప్రసాద్ కె రాములు వెంకటాపురం ఎంఈఓ జివివి సత్యనారాయణ ఎమ్మార్వో శ్రీ లక్ష్మీ రాజయ్య సిఐ బండారి కుమార్ ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి స్వరూప రాణి పిఎసిఎస్ చైర్మన్ చిడంమోహన్ రావు మాజీ జెడ్పిటిసి పాయం రమణ యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ములుగు జిల్లా కోఆర్డినేటర్ రమేష్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ సీనియర్ నాయకులుచిడెం శివ వెంకటాపురం పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ నుండి



మేనేజర్ రాములు మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతంలో విద్యార్థుల్లో పట్టణ నైపుణ్యంతో పాటు క్రీడా నైపుణ్యం, సాంకేతిక రంగంలో కూడా విద్యని అందించాలని ఒక కృత నిశ్చయంతో ఈ ప్రాంతంలో జడ్పిహెచ్ఎస్ వెంకటాపురం పాఠశాలని దత్త తీసుకోవడం జరిగిందని ఈ పాఠశాలలో అన్ని వసతులు కల్పించి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయడానికి మా సంస్థ ఎల్లప్పుడూ పాటు పడుతుందని తెలియజేయడం జరిగింది







## విద్యార్థులు రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

### యువత రాష్ డ్రైవింగ్ మానుకోవాలి

### జిల్లా రవాణా శాఖ అధికారి సందాని మొహమ్మద్

మహాదేవపూర్ జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య:విద్యార్థులు రహదారి భద్రత పై అవగాహన కలిగి ఉండాలని భూపాలపల్లి జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారి సంధాని మహమ్మద్ అన్నారు. శుక్రవారం జాతీయ రహదారి భద్రత మహోత్సవం 2025లో భాగంగా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిటిఓ సంధాని మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు నిబంధనలు పాటిస్తూ మిగిలిన వారికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. యువత ఎక్కువ ప్రమాదాలకు





గురవుతున్నారని, నిబంధనలు పాటించకపోవడమే అందుకు కారణమని పేర్కొన్నారు. చట్టాలు ఉన్నది ప్రజల రక్షణ కోసమేనని వాటిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ద్విచక్ర వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ,నాలుగు చక్రాల వాహనం నడిపేవారు తప్పనిసరిగా సీటు బెల్ట్ పెట్టుకోవాలని, వాహనాలు నడిపే సమయంలో సెల్ ఫోన్లో మాట్లాడడం అత్యంత ప్రమాదకరమని విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా యువత ఓవర్ స్పీడ్, ఓవర్ టేకింగ్ , రాష్ డ్రైవింగ్ మానుకోవాలని విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ పురుషోత్తం రెడ్డి, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుందర్ లాల్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన చందుపట్ల కీర్తి రెడ్డి



టేకుమట్ల జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య తండ్రి బండారి రాజయ్య కుటుంబాన్ని, గుమ్మడల్లి గ్రామంలో మరణించిన పురుషోత్తం రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి, వారి వెంట మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు నాయకులు సురేందర్ రెడ్డి రాజేందర్ విజయ్ కుమార్ సునీత రెడ్డి తిరుపతి జక్కుల కుమార్ కాయలు సదయ్య గురువారెడ్డి స్వామి రమేష్ పాల్గొన్నారు.

# వెంకటాపురం మండలంలో భద్రాచలం ఎమ్మెల్యే విస్తృత పర్యటన

### గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే

### ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

వెంకటాపురం నూగూరు, జనవరి 24 సూర్య మేజర్ న్యూస్ : జిల్లా నూగూరు వెంకటాపురం మండలంలో భద్రాచలంఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శుక్రవారం విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే పుట్టినరోజు ఆదివారం కాగ ఒకరోజు ముందుగానే పుట్టినరోజు వేడుకలను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం చేతుల మీదుగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం మాట్లాడుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగా వెంకటాపురం మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొని ప్రభుత్వం అమలు పరచిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అనేక సంక్షేమ





పథకాలు దశలవారికి అమలు చేయడం జరుగుతుందని, పేర్లు రానివారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని, ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, ఉపాధ్యక్షులు మన్యం సునీల్ పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం శివ(సాంబశివరావు), యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెం సాయి, ఎస్సీ సెల్ నాయకుడు సాధన పెళ్లి శ్రీను, నేత శ్రీరాములు రమేష్, మాజీ జడ్పిటిసి పాయం రమణ మాజీ ఎంపీటీసీలు కొండపర్తి సీతాదేవి గారపాటి రవి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధికారులు వెంకటాపురం తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ పలువురు అధికారులు పాల్గొన్నారు. వెంకటాపురం సి.ఐ బి.కుమార్, ఎస్సై కే. తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు



# సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

### పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

### కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దండు రమేష్

మల్హర్, జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని అర్హులైన ప్రతి పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దండు రమేష్ అన్నారు. శుక్రవారం ప్రజా పాలనలో భాగంగా తాడిచర్ల గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ ఆదేశాల మేరకు హాజరైనట్లు దండు రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరోగ్యారెంటీల అమలులో భాగంగా తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిన కూడా ఒకవైపు ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి గ్యారెంటీలను అమలు చేయాలనే తపనతో జనవరి 26 నుండి నాలుగు సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని



తెలిపారు. అందులో భాగంగానే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలతో పాటు ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు అర్హులైన పేదవారికి అందుతాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పథకాల అమలు అనేది నిరంతర ప్రక్రియ అని ఎవరూ ఆందోళన చెందకుండా ధరఖాస్తులు చేసుకోవాలని దళారులను ఆశ్రయించ వద్దని సూచించారు.

### మృతుల కుటుంబాలను పరమార్శించిన పుట్ట మధు



మల్హర్, జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని రుద్రారం గ్రామంలో ఇటీవల మరణించిన పలు మృతుల కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరమార్శించి ఓదార్చారు. రుద్రారం గ్రామానికి చెందిన కంబాల సాయి, కడారి రామక్క, కొమ్మెర సుగుణ, బట్టు లక్ష్మి లు ఇటీవల మరణించగా శుక్రవారం మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జెడ్పీటీసీ సభ్యులు గోనె శ్రీనివాస్ రావు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రిన్సిపాల్ బిక్షపతి



టేకుమట్ల జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగి రవి తండ్రి సంగి రత్నం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న జిల్లా సమన్వయ అధికారి,టీ.జీ.డబ్ల్యూ ఆర్.ఎస్ చిట్యాల ప్రిన్సిపల్ గోల్కొండ బిక్షపతి మృతుడి ఇంటికి వెళ్లి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు. అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ,ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టిజిడబ్ల్యూ ఆర్ఎస్ ఉపాధ్యాయులు పి. సంజీవయ్య, ఏ.అమర్, పేరెంట్స్ కమిటీ మెంబర్ కన్నూరి రమేష్, దేవేందర్, ఎలక్ట్రిషన్ ఆర్. సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.




# గంజాయి పట్టివేత

### ముగ్గురు యువకులు అరెస్ట్

మంగపేట, జనవరి 24, సూర్య(మేజర్ న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండలంలో గంజాయి తరలిస్తున్న వ్యక్తులను స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. ఏటూరునాగారం. సి.ఐ. ఎ.శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 23న రాత్రి కమలాపూర్ ఆంజనేయ స్వామి టెంపుల్ సమీపంలో తనిఖీ చేస్తుండగా అనుమాన స్పదంగా ఉన్న వాజేడుకు చెందిన మొరం కుమార్, వెంకటాపురంకి చెందిన వావిలాల సంతోష్, నరందాసరి ప్రవీణ్ కుమార్ ని అదుపులోకి తీసుకుని వారి దగ్గర ఉన్న బ్యాగు చెక్ చేయగా దాంట్లో 2.5 కిలోల గంజాయి ఉండగా వెంటనే వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. దాని విలువ సుమారు 63,000 ఉంటుందని అన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డికి లక్ష ఉత్తరాలు

### ధర్మ సమాజ్ పార్టీ పోస్ట్ కార్డు ఉద్యమం

కాటారం, జనవరి 24, మేజర్ సూర్య న్యూస్: ధర్మ సమాజ్ పార్టీ కాడ ఉద్యమంలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లక్ష ఉత్తరాలు రాసినట్లు మంథని నియోజకవర్గ నాయకులు చిట్యాల శ్రీనివాస్ తెలిపారు. ధర్మ సమాజ పార్టీ పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మంథని నియోజకవర్గం కంటెస్టెంట అభ్యర్థి చిట్యాల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 300 ఉత్తరాలను పోస్ట్ చేస్తున్నట్లు తెలిపారు. సందర్భంగా చిట్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగం అమలు దినం అయిన రిపబ్లిక్ డే రోజున జనవరి 26న జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగ గ్రంధాన్ని, దాని రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అక్కడ ఏర్పాటు చేయాలని ప్రతిరోజు విద్యాసంస్థలలో విద్యార్థులు చదివే ప్రార్థన లా భారతం రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా చదివించేలాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంస్థలను ప్రభుతేత్వర్ సంస్థలను కూడా ఆదేశించాలని డిమాండ్ చేస్తూ ఉత్తరాలను రాస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల అధ్యక్షులు కొరాల్ల శ్యామ్, ఉపాధ్యక్షులు పంగ మహేష్, మండల ప్రధాన కార్యదర్శి మంతెన రవీందర్, లింగాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని నిధులు తెచ్చారో చర్చకు రావాలి



### సర్పంచ్ బిల్లులను విడుదల చేయకుండా పంచాయతీ ఎన్నికలకు ఎలా వెళ్తారో చూస్తాం

### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, జనవరి 24, మేజర్ న్యూస్ సూర్య: పరకాలలో గెలిచిన ఎమ్మెల్యే రేవూరి ఈ ఏడాదిలో ఎన్ని నిధులు తెచ్చారో చర్చకు రావాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం పరకాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ గత గతంలో తీసుకొచ్చిన వంద పడకల ఆసుపత్రి , ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను ఆపించేశారని చెప్పారు. పరకాలలో మంజూరు చేయించిన రోడ్లను నిర్మించకుండా అడ్డుకొని పనులు రద్దు చేయించాడని తెలిపారు. కౌన్సిలర్లు అడిగితే బెదిరిస్తున్నారంట అని పేర్కొన్నారు. పరకాల పాత మున్సిపాలిటి కార్యాలయంలో ఐసిడిఎస్ కార్యాలయానికి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఐసిడిఎస్ కార్యాల భవన నిర్మాణ పనులకు కొబ్బరి కాయ కొట్టానని దాని నిర్మాణం చేపట్టాలన్నారు. తాను చేసిన సంక్షేమాభివృద్ధి పనులకు ఉన్న శిలాఫలకాలను పగలకొట్టించడం నాయ కుడి లక్షణమా అన్నారు.చెక్ డ్యాంలకోసం తెచ్చిన 75 కోట్ల పనులను ఆపేశారని తెలిపారు. పరకాల ప్రజల కోసం నన్ను బచ్చాగాడన్న లుచ్చగాడన్న పడతాను కానీ పరకాల ప్రజలకు అన్యాయం చేస్తే ఊరుకోను అన్నారు. ఎమ్మెల్యే రేవూరి సంవత్సరకాలంలో పరకాల నియోజకవర్గంలో మార్క్ ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. కళ్యాణ లక్ష్మీ, రేషన్ కార్డుల మంజూరు కోసం లంచాలు తీసుకుం టున్నారని పదేండ్ల పాలనలో నేను కానీ నా పార్టీ నేతలు పైసలు తీసుకోలేదని కానీ మీరు



ఇల్లు కడితే పైసలు అడుగుతున్నారని చెప్పారు. గ్రామ పంచాయతీ లను ఆగం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని, పెండింగ్ లో ఉన్న సర్పంచ్ బిల్లులను వెండనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ బిల్లులు విడుదల చేయకుండా పంచాయతీ ఎన్నికలకు ఎలా వెళ్తారో చూస్తామన్నారు. గృహ లక్ష్మీ పథకంలో అర్హులైన వారికి ఇండ్లు మంజూరు చేస్తే అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం జీవో తెచ్చి వాటిని ఆపేశారని చెప్పారు. అయిన తీరు మార్చుకోకుండా ఇలానే వ్యవహరిస్తే బీఆర్ఎస్ పార్టీ ఇండ్ల లబ్దిదారులతో ధర్నాలు రాస్తారోకోలు చేస్తూ ప్రభుత్వం పై పోరా డుతామన్నారు. సమావేశంలో మాజీ జడ్పి చైర్మన్ సాంబారి సమ్మారావు, వైస్ చైర్మన్ జయపాల్ రెడ్డి , బండి సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆత్మహత్యలకు కారణం అవుతున్న

# కాంగ్రెస్ ప్రభుత్వం: మాజీ ఎమ్మెల్యే రాజయ్య

### రైతు వ్యతిరేకి కడియం

### స్థానిక సంస్థల కోసమే గ్రామ సభల డ్రామా

### ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్ కు మాత్రమే ఉంది

### రుణమాఫీ పూర్తి చేయాలి

### హామీలు అమలయ్యే వరకు ప్రజల పక్షంగా పోరాడుతాం

జఫర్ గడ్, జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల్లో గెలుపు కోసం రైతులకు రైతు కూలీలకు రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ఆత్మహత్యలకు కారమా కారణమవుతుందని మాజీ ఎమ్మెల్యే రాజయ్య విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో గాంధీ సెంటర్ వద్ద రైతు ధర్నా కార్యక్రమాన్ని మండల పార్టీ ఇంచార్జ్ పసునూరి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కెసిఆర్ అనేకమంది మేధావులతో చర్చించి రైతులకు మేలు చేసి ఆత్మహత్యలు తగ్గించాలని ఉద్దేశంతో రైతు బంధు పథకం తీసుకువచ్చి రైతులకు ఎకరాకు 10000 రూపాయల ఆర్థిక సాయం చేసిందని ఆయన గుర్తు చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు రైతుబంధు పథకం కింద 15000 ఇస్తామని



రైతు కూలీలకు 12000 ఇస్తామని, రెండు లక్షల పంట రుణాలు మాఫీ చేస్తామని, 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి రైతు బంధు పథకాన్ని ఆపి రైతు ఆత్మహత్యలకు కారణం అవుతుందని ఇప్పటికే 412 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. ఇంత జరుగుతున్నా కడియం శ్రీహరి మాత్రం రైతుల పక్షాన మాట్లాడటం లేదని ఆయన విమర్శించారు. పూర్తిగా రైతు వ్యతిరేకిగా కడియం మారిపోయాడని ఆయన అన్నారు. రైతు రుణమాఫీ కేవలం రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని రెండు లక్షల రూపాయలు తీసుకున్న రైతులకు ఇంతవరకు రుణమాఫీ జరగలేదని వెంటనే రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన అందరికీ రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఇచ్చేవరకు పోరాడుతామని ఆయన అన్నారు జనవరి 26 తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున రైతుల తరపున ప్రజలపక్షంగా పోరాడుతామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసమే ప్రజా పాలన గ్రామసభల డ్రామా ప్రభుత్వం చేస్తున్న ఆయన విమర్శించారు. ఏ ఎన్నికైన ఓటు అడిగే హక్కు టిఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కొరకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు బిఆర్ఎస్ ప్రవేశపెట్టిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కడారి శంకర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు రాజ్ కుమార్, వరుణ్, మండల నాయకులు మాజీ ఎంపిటిసి యారా నీలమ్మ సోమిరెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి నజీర్, మండల మహిళా అధ్యక్షురాలు గోలి కవిత, ప్రధాన కార్యదర్శి రాధిక, జఫర్గడ్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్ శ్రీధర్, కోత్వాల్ కుమార్, మెరుగు రమేష్, నాయిని నరేష్, పులి ధనుంజయ్ గౌడ్ వివిధ గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా శోభన్ కుమార్ జన్మదిన వేడుకలు

చిట్యాల, జనవరి24 మేజర్ న్యూస్: మండల కేంద్రంలో పోలీసు ఉన్నతాధికారి పుల్ల శోభన్ కుమార్ జన్మదిన వేడుకలను శుక్రవారం పుల్ల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుల్ల సతీష్ కుమార్ మాట్లాడుతూ పుల్ల వంశములో పుట్టి పెరిగి అంచలంచెలుగా పోలీస్ శాఖలో రాణిస్తున్న శోభన్ కుమార్ ఉద్యోగ పరంగా మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్ల మల్లయ్య, పుల్ల ప్రభాకర్, పుల్ల రవితేజ, పుల్ల సమ్మయ్య, అశోక్, శైలేందర్, మదునయ్య, రాజయ్య, అశోక్, పోషాలు, రమేష్, మున్నా రమేష్, జన్నే యుగేందర్, శనిగంటి శ్రీనివాస్, రాజమౌళి, తిరుపతి పాల్గొన్నారు.

### గుడికందుల రమేష్ కుటుంబానికి అండగా

## ఆత్మీయ మిత్రుల ఆర్థిక సహాయం

### రూ.51 వేలు అందజేసిన మిత్రబృందం



వేలేరు 24 సూర్య న్యూస్ : చిన్ననాటి నుంచి తమతో ఆడిపాడి, కలిసున్న స్నేహితుడి అకాల మరణాన్ని ఆ మిత్ర బృందం జీర్ణించుకో లేకపోయింది. ఆ స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని అందరూ భావించారు. స్నేహితులు కేవలం సుఖాల్లోనే కాదు కష్టాల్లోనూ తోడుంటామని నిరూపించారు. మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు.వేలేరు మండలం లోని పీచర గ్రామానికి చెందిన గుడికందుల రమేష్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందాడు. రమేష్ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగలేకపోవడంతో మిత్రులందరు కలిసి వారివంతు సహయంగా 51 వేల రూపాయలు రమేష్ కుటుంబ సభ్యులకు అందజేసి అండగా నిలిచారు.

# రోడ్డు నిర్మాణము పూర్తయ్యే వరకు ఇసుక లారీలను నిలుపుదల చేయాలి

### సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

వెంకటాపురం నూగూరు జనవరి 24 సూర్యా మేజర్ న్యూస్ : రాష్ట్రీయ రహదారి పనులను వేగవంతంగా మరమ్మతులు పూర్తి అయ్యేవరకు ఇసుక లారీల రవాణాను నిలుపుదల చేయాలని కోరుతూ శుక్రవారం నాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సూరవీడు ప్రధాన రహదారిపై రెండు గంటలపాటు రాస్తారోకో చేపట్టారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం 11 కోట్లతో ప్రారంభించిన రాష్ట్రీయ రహదారి పనులు నేటికీ 47 కోట్ల రూపాయల వ్యయానికి చేరినప్పుడు రోడ్ల పనులు పూర్తి కాలేదని విమర్శించారుగడిచిన మూడు సంవత్సరాల కాలంలో అక్కక్కడ రోడ్లు మరమ్మతులు నిర్మాణం చేపట్టిన అధిక లోడ్లతో తిరిగిన ఇసుక లారీలవల్ల గుంతలు పడటం ప్రయాణికులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారని ఆరోపించారు కాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల మరోవైపు అధిక లోడు లారీల వల్ల మండలంలో సుమారు 35 కిలోమీటర్ల వరకు రోడ్లంతా చిందరవందంగా గుంతలుగా ఏర్పడి గంటలకు ప్రయాణం చేయవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు మరోవైపు భద్రాచలం నుంచి రావలసిన ఆర్టీసీ సర్వీసు పూర్తిస్థాయిలో నిలుపుదల చేసుకున్నారు దీంతో ప్రయాణికులు సమయానికి బస్సులు లేక ఈ రోడ్లపై రావడానికి ప్రైవేటు వాహనాలు అధిక సొమ్ముల్ని అడగటంతో ప్రజలు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు భవిష్యత్తులో ప్రజలకు శ్వాసకోశ వ్యాధులు వచ్చేలాగా ఉన్నాయని దీంతోపాటు రోడ్డుకు ఇరువైపులా లక్షల రూపాయలు పెట్టుబడితో వేసిన పంటలు రోడ్ల దుమ్ముతో పంటలు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని రైతులు గగ్గోలు పెడుతున్నారని





ఆరోపించారుసంఘటన స్థలాన్ని చేరుకున్న ఆర్ అండ్ బి ఏఈ అవినాష్ నాయకులతో చర్చలు జరిపి ఉన్నతాధికారులు టిఎస్ఎండిసి పిఓ ఫోన్లో సంభాషించి ఇసుక లారీలు త్వరలో నిలుపుదల చేసే విధంగా తమ శాఖ నుండి లేఖ పంపిస్తామని వారం రోజులలో పూర్తిస్థాయిలో పనులు వేగవంతం చేస్తామని దుమ్ములేకుండా మరమ్మతులు సాగే అంతవరకు వాటిని చేపిస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు ఈ కార్యక్రమంలో, జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి శీను పిఎసిఎస్ మండల ఉపాధ్యక్షులు చిట్టెం ఆదినారాయణ, మండల కమిటీ సభ్యులు పరిషిక రాంబాబు, కాపుల వెంకటేశ్వర్లు, పండా శీను, కారం వెంకట నరసయ్య, బొగ్గుల వెంకటనారాయణ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు



# పారా లీగల్ వాలంటీర్లు ప్రజలకు,న్యాయ సేవా సంస్థకు వారధి

### శిక్షణ ముగింపు సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి రమేష్ బాబు

వరంగల్ లీగల్: జనవరి 24 :మేజర్ న్యూస్ (సూర్య) పారా లీగల్ వాలంటీర్లు ప్రజలకు న్యాయ సేవ సంస్థకు వారధి లాంటి వారని హనుమకొండ జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్మన్ ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు అన్నారు. పారా లీగల్ వాలంటీర్లకు ఐదు రోజుల శిక్షణ ముగింపు సందర్భంగా గురువారం జిల్లా న్యాయ సేవా సంస్థ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ పారా లీగల్ వాలంటీర్లు సమాజంలోని బాధిత మహిళలకు, వృద్ధులకు, పిల్లలకు వారి హక్కులను తెలిపి, న్యాయ సహాయం అందించడంలో తోడ్పాటు అందించాలని, పారా లీగల్ వాలంటీర్ల పనితీరు, బాధ్యతలు తెలిపారు. ఐదు రోజుల శిక్షణ తరగతులలో న్యాయ సంబంధిత అంశాల్లో జిల్లా న్యాయ సేవా సంస్థ న్యాయమూర్తులు, నిపుణులైన శిక్షకులు,







అనుభవజ్ఞులైన సీనియర్ న్యాయవాదులతో న్యాయ సంబంధిత అంశాల్లో పాఠ్యాంశాలను బోధించగా, శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా గురువారం విశ్రాంత ఇంగ్లీషు ఉపాధ్యాయుడు డాక్టర్ మూర్తి, యూనివర్సిటీ లా కాలేజ్ అధ్యాపకులు డాక్టర్ ఎండ్ల ప్రభాకర్, హనుమకొండ సఖి సెంటర్ కోఆర్డినేటర్ పి హైమావతి వివిధ అంశాలలో సూచనలు, సలహాలు ఇస్తూ పాఠ్యాంశాలను బోధించారు. అనంతరం పారా లీగల్ వాలంటీర్లకు శిక్షణ సర్టిఫికెట్లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి అందించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయ సేవ సంస్థ కార్యదర్శులు, న్యాయమూర్తులు క్షమ దేశ్ పాండే, ఏం సాయి కుమార్, హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయవాద సంఘాల అధ్యక్షులు మాతంగి రమేష్ బాబు, తీగల జీవన్ గౌడ్, లీగల్ ఎయిడ్ న్యాయవాదులు న్యాయ సేవా సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఏరి కోరి తెచ్చుకున్నారు

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తుంది**

**-- డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్**





– దంతాలపల్లి జనవరి24 (సూర్యమేజర్ న్యూస్): మండలం లోని వేములపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్న డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి ప్రతి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని అన్నారు, నియోజకవర్గంలోని ప్రతి గ్రామములో ఇండ్లు లేనివారికి ఇండ్లను ఇస్తామని అన్నారు, గత బి ఆర్ యస్ ప్రభుత్వం చాలా గ్రామాల్లో ఇవ్వలేదని అన్నారు,దళితబంధు పేరుతో ప్రజలను మోసం చేసిందని అన్నారు,తెలంగాణ ప్రజలు ఏరి కోరి తెచ్చుకున్న ప్రభుత్వం మీకు ఎప్పుడు అన్యాయం చేయదని అన్నారు,మీరు సమయంనం పాటిస్తే త్వరలో అన్నిపథకాలను అమల్లోకి తెస్తుందని తెలియజేసారు,రుణమాఫీ చేసాము,ఇంకా కొన్ని ఆగి ఉన్నాయి అవికూడా త్వరలోనే మాఫీ చేస్తామని అన్నారు,త్వరలో సన్నబియ్యం అందజేయాలనికారబుత్వం యోచిస్తోంది

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సంబరాలు



ఇనుగుర్తి, జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ వద్ద మండల బీఆర్ఎస్ నాయకులు మరియు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలను శుక్రవారం బాణా సంచా పేల్చి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పుట్టినరోజు కేక్ కట్ చేసి రవిచంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు,మహిళలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# దాతల ఆర్థిక సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్.**

**హాజరైన కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి.**

ఇనుగుర్తి, జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో దాతల ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్ మరియు సోదరులు,కటికనేని నేహల్ బాబు,పద్మావతి గ్రానైట్స్ అధినేత రామారావు,కాంట్రాక్టర్ ఎస్ఎం హుస్సేన్ లు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,ఇనుగుర్తి మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు కూరెల్లి సతీష్,గ్రామ పార్టీ అధ్యక్షులు మామిడి జనార్ధన్,గంజి రాజేందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిన్నాల కట్టయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మలిశెట్టి శ్యామ్ మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గొడవల గ్రామ సభలు సమాప్తం

**నాలుగో రోజు కూడా తగ్గేది లేదంటున్న రాజకీయ నాయకులు, గ్రామస్తులు.**

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి షరతులు తొలగించాలని గ్రామస్తుల డిమాండ్**

**నిజమైన అర్హులను గుర్తించి న్యాయం చేయాలి**



ఇనుగుర్తి, జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజా పాలన గ్రామసభలు మొదలై నాలుగో రోజు కావస్తున్న గ్రామ సభల్లో మాత్రం నాయకులు,గ్రామస్తులు ఏమాత్రం తగ్గకుండా అధికారులను ప్రశ్నిస్తూ గందరగోళాన్ని సృష్టించారు. లాలు తండా,రాము తండాలో శుక్రవారం జరిగిన గ్రామ సభలో ఆయా గ్రామస్తులు పాల్గొని అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఉన్న షరతులను తొలగించి వ్యవసాయ భూమి లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లబ్ధి చేకూర్చే విధంగా చూడాలని గ్రామస్తులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ హరిప్రసాద్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహారావు,వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్,పంచాయతీ కార్యదర్శి వినోద్,ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## బి జె పి జిల్లా ఉపాధ్యక్షుడిని పరామర్శించిన జిల్లా అధ్యక్షుడు.



నర్సంపేట, జనవరి 24,మేజర్ న్యూస్ (సూర్య):బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మాతృమూర్తి రేసు నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మరియు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి. వారితో నర్సంపేట నియోజకవర్గ నాయకులు వడ్డేపల్లి నరసింహా రాములు, గుడిపూడి రాధాకృష్ణ, కట్ల రామచందర్ రెడ్డి, కొంపెల్లి రాజేందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడీ మహేందర్ రెడ్డి, పొదిళ్ల రామచందర్, కౌన్సిలర్ జుర్రు రాజు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న), ఠాకూర్ నాగరాజు సింగ్, శీలం సత్యనారాయణ, పట్టణ బిజెపి నాయకులు ఠాకూర్ శివాంజన్ సింగ్, ఠాకూర్ విజయ్ సింగ్, వాల్లాజీ నరేందర్, తౌటం నిశాంత్, వరంగంటి రాజ్ కుమార్, గంధం రాజు యువ మోర్చా జిల్లా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, అచ్చ దయాకర్, బానోత్ రాజేందర్, కొంకిసా విగ్నేష్ గౌడ్, చిలువేరు అన్వేష్, మహిళా నాయకురాలు సూత్రపు సరిత, మార్త సంధ్యారాణి, బూత్ అధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ముత్యాల శ్రీనివాస్, వేల్పుల విక్రమ్, పులిపాక అశోక్, గుగులోతు నరేష్, సురేష్,జన్ను క్రాంతి, బషీకే శోభన్ తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం





**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం**

**లిస్టులో పేర్లు రాలేదని ఆందోళన చెందవద్దు**

**దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది**

**గత పదేళ్లలో నియోజకవర్గంలో విచ్చలవిడిగా అవినీతి జరిగింది**

**ప్రజలు ఆశించిన విధంగా నియోజకవర్గన్ని అభివృద్ధి చేసి చూపిస్తా**

**ప్రజా పాలన గ్రామసభలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**



కేసముద్రం,జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): నిరుపేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని బేరువాడ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు మళ్లీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం అమలు చేయనున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల జనవరి 26 నుండి రాష్ట్రంలో పేద ప్రజల కొరకు నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేయాలనే ఉద్దేశంతో గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రేషన్ కార్డు లేనివారికి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా కింద రైతుకు పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడంతో పాటు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చడం జరిగిందన్నారు. ఈ నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. లిస్టులో పేర్లు రాలేదని ఎవరు ఆందోళన చెందవద్దని,దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.ఇంకా అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వారి పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా ఈ పథకాలు అమలు జరుగు తుందని, నిరుపేదలపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు.గత బిఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతుందని ఎమ్మెల్యే అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటునే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. కావాలనే కొంతమంది ప్రభుత్వం పైన తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వాటిని ప్రజలు నమ్మొద్దు అని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు,దన్నసరి సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు, డిసిసి ఉపాధ్యక్షుడు, కేసముద్రం సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి,రోడ్ ట్రాన్స్ పోర్ట్ ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య, ఎంపీడీవో క్రాంతి, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే..**

మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఎసీఎఫ్ నిధులు రూ. ఐదు లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని,నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు.ఈ కార్య క్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, రోడ్ ట్రాన్స్ పోర్ట్ ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి,మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, మాజీ ఎంపీపీ కదిర సురేందర్, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ గొల్లపల్లి మహేందర్,గ్రామ పార్టీ అధ్యక్షులు మిట్టగడుపుల యాకుబ్, ఉపాధ్యక్షులు సిలివేరి లింగయ్య,మాజీ ఎంపిటిసి ముంజల శ్రీనివాస్ ,బద్దుల తిరుపతి,ఎశబోయిన శ్రీనివాస్,గుండెపురి వెంకన్న,కాసోజు వెంకటాచారి ,మాదారపు పూలమ్మ, ఈర్జాల మల్లికాంబ,తొగరి తిరుపతి,సిలువేరు శివాజీ, సిలివేరు గణేష్, కాసోజు విజయ్, ముంజల యాకన్న, ఈర్జల ధర్మయ్య, ఎశబోయిన సంపత్, తొగరి నవీన్, దేశబోయిన అనిల్, తొగరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్**



నర్సంపేట, జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య):అర్హులైన ప్రతి పేదవాడికి అండగా కాంగ్రెస్ ప్రజా పాలన నిలుస్తుందని స్థానిక కౌన్సిలర్ శ్రీమతి పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు.ఈ సందర్భంగా 19వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీరామానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుంది ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుంది అమలు చేస్తుందని అధైర్యపడవదని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు 2 లక్షల వరకు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళల ఉచిత ఆర్టీసీ ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు 500లకే అందిస్తున్నామని, త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, పథకాలను కూడా అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ స్రవంతి, ఆర్ పి చింతల మౌనిక, టీపీఎస్ సంధ్యారాణి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, మాజీ వార్డు సభ్యులు పేరం బాబురావు, వార్డు యూత్ అధ్యక్షులు కొండి రాజేష్, కొలువుల స్వామి, అందే రంజిత్, కొలువుల పవన్, కొలువుల శివ, తదితరులు పాల్గొన్నారు.

**సిపిఐ శతాబ్ది సభ విజయవంతం చేయండి**

**- సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**



మరిపెడ,జనవరి 23,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 25వ తేదీన సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ సభ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సభను కార్మిక కర్షక శ్రామిక పేద బడుగు బలహీన వర్గాల అనగారిన వర్గాల ప్రజలు వామపక్షవాదులు హాజరై జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని అదేవిధంగా సిపిఐ మహబూబాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్యే తీగల సత్యనారాయణ విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయాలని రానన్న భవిష్యత్తు రోజుల్లో మహబూబాబాద్ జిల్లాలో సిపిఐ పార్టీ ఒక బలమైన శక్తి నిరంతరం ప్రజల మధ్యన ఉండే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ ఈ శతాబ్ది బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూన నేనే సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు కావున కమ్యూనిస్టు వాదులందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్ యాకన్న సమ్మయ్య లింగయ్య తదితరులు పాల్గొన్నారు

**రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి రైతు భరోసా కు అర్హుడైన ప్రతి రైతుకు 12 వేల పెట్టుబడి సాయం అందించబడుతుంది**

**మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్**



గూడూరు జనవరి 24 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి రైతు భరోసా కు అర్హుడైన ప్రతి రైతుకు 12 వేల రూపాయలు అందించబడుతుందని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ అన్నారు ఈ సందర్భంగా శుక్రవారం రోజున మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం26.01.2025 తేదీ నుండి రైతు భరోసా పథకాన్ని ప్రారంభించనుందని . ఈ పథకం కింద, ప్రతి అర్హుడైన రైతుకు సంవత్సరానికి 12,000 రూపాయలు పెట్టుబడి సాయం అందించబడుతుందని రైతు భరోసా 2025లబ్ధిదారులుఇప్పటికే రైతుబంధు పథకం లబ్ధిదారులుగా ఉన్న రైతులు, ఈ పథకానికి కొత్తగా అప్లికేషన్ పెట్టుకోవాల్సిన అవసరం లేదని.బ్యాంకు వివరాల మార్పురైతు తన బ్యాంకు వివరాలను మార్చుకోవాలనుకుంటే, తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని.2025 జనవరి 1వ తేదీ వరకు కొత్త పట్టా పాస్ బుక్ ఉన్నవారు ఈ పథకానికి అర్హులనినూతన అప్లికేషన్లు అర్హులైన వారు, వారి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారికి .
అప్లికేషన్ తో పాటు పొందపరచవలసిన పత్రాలు:పట్టా పాస్ బుక్ ప్రతులుఆధార్ కార్డు బ్యాంక్ ఖాతా వివరాలురైతు భరోసా పథకం పై మీకు ఇంకా ఏవైనా సందేహాలు ఉంటే, వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన అన్నారు

## డ్రైవర్ చేతిలో ఆర్ టి సి ప్రగతి చక్రం



నర్సంపేట, జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట బస్ డిపో లో డ్రైవర్ డే సందర్భంగా గులాబీలు ఇచ్చి ఆర్ టి సి డ్రైవర్లకు శుభాకాంక్షలు తెలిపిన నర్సంపేట డి ఎం ప్రసన్నలక్ష్మి. అనంతరం డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రయాణికులను గమ్యం చేర్చడమే మన ప్రథమ లక్ష్యంగా ఉండాలి,తాగి వాహనాలు నడపడం మీ కుటుంబానికి ఆర్టీసీ సంస్థకు శ్రేయస్కరం కాదని, ట్రాఫిక్ సిగ్నల్ చూసుకొని వాహనాలు నడపాలి, కండక్టర్ మరియు ప్రయాణికులతో స్నేహపూర్వకంగా ఉండాలని డ్రైవర్ లకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు బాబు, బిక్షపతి, బన్సీలాల్, రాజు ,శ్రీను మరియు డిపో అధికారులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు దుస్తుల పంపిణీ



నర్సంపేట, జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట మండలం చంద్రయ్యపల్లి గ్రామం అంగన్వాడీ కేంద్రంలో సెంటర్ టీచర్ సయ్యద్ జహీర బేగం ఆధ్వర్యంలో చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు.ముఖ్య అతిథులుగా ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులు శోభన్ బాబు, మణిమాల,భారతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చదువుకునే చిన్నారులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందివ్వడం జరుగుతుందని అన్నారు.ప్రైమరీ పాఠశాలకు, అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలను పంపడం ద్వారా చదువుతో పాటు పౌష్టిక ఆహారం పిల్లలకు అందుతుంది అని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు దివ్య,దర్గుల దీవెన, పూజిత, సుస్మిత,మౌనిక,రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

### ద్విచక్ర వాహనదారులకు తీవ్ర గాయాలు




పరకాల రూరల్ జనవరి 24 మేజర్ న్యూస్: పరకాల మండలం నాగారం గ్రామంలోని మూలమలుపు వద్ద శుక్రవారం ఉదయం పరకాల నుండి మొగుళ్ళపల్లి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును వెంకటాపురం గ్రామం నుండి పరకాల వైపు వస్తున్న ద్విచక్ర వాహనదారుడు నాగారం గ్రామంలోని మూలమలుపు వద్ద పరకాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును ఢీకొట్టడం జరిగింది ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడం జరిగింది. గాయాల పాలైన వారిని నాగారం గ్రామస్తులు ఆస్పత్రికి తరలించడం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం ఉదయం పొగ మంచు ఎక్కువగా రావడంతో మూలమలుపు వద్ద రహదారి ఏర్పడగా ద్విచక్ర వాహన దారుడు ఆర్టిసి బస్సును ఢీకొట్టడం జరిగిందని నాగారం గ్రామంలో మూడు మూలమలుపు చాలా ప్రమాదంగా ఉన్నాయని ఆర్టీసీ అధికారులు మరియు ఆర్ అండ్ బి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని మూల మలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు తెలిపారు

# ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన అందరికీ అందే విధంగా కృషి చేయాలి





### కేసముద్రం మండల ముఖ్యనాయకుల స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీ నాయక్,డీసీసీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

కేసముద్రం, జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందేలా చూడాలని మహబూబా నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. శుక్రవారం కేసముద్రం పట్టణంలోని గణపతి మినీ ఫంక్షన్ హాల్ నందు కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకులతో, మండలంలోని వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులతో నిర్వహించిన మండల స్థాయి సమీక్షా సమా వేశానికి ఎమ్మెల్యే మురళి నాయక్, డీసీసీ అధ్యక్షుడు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజ రయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఐకమత్యంతో ఉండి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే విధంగా కార్యకర్తలను ప్రోత్స హించాలని,పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలనీ తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి అందరికీ అవగాహన కల్పించాలని కోరారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించు కొని పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,ట్రాన్స్ పోర్ట్ అథారిటీ ప్రాంతీయ డైరెక్టర్ రావుల మురళి,మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారి దయాకర్,కదిర సురేందర్,మార్కెట్ డైరెక్టర్లు చిదురాల వసంతరావు, ఓలం రమేష్,మహమ్మద్ అయుబ్ ఖాన్, సంకెపల్లి నారాయణరెడ్డి, కాకి విజయ,మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, ధరావత్ బాలు నాయక్, మహమ్మద్ నవాజ్ అహ్మద్, మూల భూలోక్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి తోపాటు వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చెయ్యాలి





### మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట, జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య):గురువారం రోజున సాయంత్రం కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడిన మాజీ కౌన్సిలర్ శివరాత్రి వెంకటమ్మ - స్వామి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ .బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ శివరాత్రి వెంకటమ్మ - స్వామి దంపతులపై కాంగ్రెస్ పార్టీ గుండాలు నిన్న సాయంత్రం చేసిన హత్యాయత్నం చాలా అమానుషం అన్నారు. గత ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో టి యు ఎఫ్ డి ఐ సి ఓ ద్వారా మంజూరైన నిధులను టెండర్లు పూర్తై పనులు చేస్తున్న 20 మంది కాంట్రాక్ట్ అగ్రిమెంట్లను రద్దు చేసి ఇప్పుడు ఉన్నటువంటి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తన సొంత ఏజెన్సీ కాంట్రాక్టర్లకు ఇప్పించడం పనులు చేయించడం అధికార దుర్వినియోగం కదా అని ప్రశ్నించారు. రోడ్డు వేడెల్పులకు బి ఆర్ ఎస్ పార్టీ ఎప్పుడు వ్యతిరేకం కాదు, కానీ కాంగ్రెస్ గుండాలు రోడ్డు వెడల్పు సాకుతో మున్సిపాలిటీ అధికారుల మాటలను కూడా వినకుండా శివరాత్రి స్వామి - వెంకటమ్మ ఇంటి గోడ కూల్చే కుట్రచేసి చేసి దాడి చేయడం అక్రమం.నర్సంపేట లో కాంగ్రెస్ వాళ్లకు ఒక న్యాయం, ఇతరులకు,సామాన్యులకు ఒక న్యాయము నడుస్తుంది అని అన్నారు..మహిళా పైన విచక్షణ రహితంగా దాడి చేస్తుంటే పోలీస్ అధికారులకు ఫోన్ చేసిన స్పందించరా. ఏ ఒక్క పోలీస్ అధికారి కూడా ఇప్పటివరకు దాడి జరిగిన స్థలానికి రాకపోవడం ఉన్న ఆంతర్యం ఏమిటో పోలీసులు చెప్పాలి అని అన్నారు.దెబ్బలతో పోలీస్ స్టేషన్ కి వెళ్తే రసీదు ఇచ్చే వారు కూడా పోలీసు స్టేషన్లో లేరు. ప్రతి ఒక్క పోలీస్ అధికారికి నేను ఫోన్ చేసిన ఏ ఒక్క పోలీస్ అధికారి నా ఫోను రిసీవ్ చేసుకోలేదు.దాడి జరిగిన తర్వాత పిటిషన్ తో పోలీస్ స్టేషన్ కి వెళ్తే శివరాత్రి స్వామి ఫ్యామిలీ ని బయట నిలబెట్టి ఎమ్మెల్యే జెసిబి డ్రైవర్ తో ఎస్సీ ఎస్టీ కేసు పెట్టించారు.ఆ డ్రైవర్ కుల గోత్రాలు అతనికి ఎలా తెలుస్తాయి. దెబ్బలతో పోయిన మహిళను అవమానపరిచే విధంగా ప్రవర్తించిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు మాజీ ఎంఎల్ఏ.ఈ కార్యక్రమంలో మాజీ రాయిడి రవీందర్ రెడ్డి, గూగులోత్ రామస్వామినాయక్ , బండి రమేష్ , గోనే యువరాజు గారు, రాయిడి దుష్యంత్ రెడ్డి, నాయిని వేణు చంద్ , బిరం నాగిరెడ్డి,ఎండి ఇర్ఫాన్,మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సుదర్శన్ మృతి విశ్వబ్రాహ్మణ సంఘానికి తీరని లోటు..



నడికుడ జనవరి 24 మేజర్ న్యూస్:నడికూడ మండల కేంద్రానికి చెందిన విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యుడు కడివెండి సుదర్శన్ చారి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా విశ్వబ్రాహ్మణ సంఘం. మండల అధ్యక్షుడు కడివెండి నరేందర్ చారి ఆదేశాల మేరకు గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలకంటి రాజు చారి ఆధ్వర్యంలో శుక్రవారం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ. సంఘం తరపున 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు బెజ్జంకి రాజేందర్ చారి, ప్రధాన కార్యదర్శి బంఢ్ల రాజు చారి, కోశాధికారి కడివెండి ప్రశాంత్ చారి, సలహాదారులు బండోజు రమేష్ చారి, క్రిష్టాది సాంబయ్య చారి, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ రవిచంద్ర జన్మదిన వేడుకలు



వరంగల్ ప్రతినిధి జనవరి 24 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్ర సమితి రాజ్యసభ సభ్యులు,పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు పోచంమైదాన్ జంక్షన్ లో వద్దిరాజు రవిచంద్ర యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్ కేక్ కట్ చేసి పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం రవిచంద్ర యువసేన సభ్యులు భద్రకాళి ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బొలుగొడ్డు శ్రీనివాస్,పుప్పు తలయ,ఉమ్మడి వరంగల్ జిల్లా జై గౌడ సంఘం అధ్యక్షులు మార్క రవి గౌడ్,వద్దిరాజు రవిచంద్ర యువసేన సభ్యులు ఎరుకొండ వినయ్, శారు,బోల్లోజు శ్రీనివాస్ ఎం.డి షారుక్,వాంకుడొత్ తరుణ్,వెంకటేష్,అరవింద్,మణికంఠ,ఎం.డి అబ్బాస్,వినయ్,మహేష్,సంతోష్,శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



భీమదేవరపల్లి, జనవరి 24(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పివి రంగారావు బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిని డాక్టర్ రుబీనా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలికలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తూ, బాల, బాలికల మధ్య అసమానతలను దూరం చేయాలన్నారు. బాలికల హక్కులు విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు ఉన్నత చదువుల్లో పోటీ పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అఫీన్ సుల్తానా, డాక్టర్ రెహమాన్, ఆశా కార్యకర్తలు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చిన ప్రజా ప్రభుత్వం





## అర్హులకు అండగా నిలుస్తాం

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య):ప్రజల కోసం పనిచేసే నిజమైన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని అర్హులందరికీ అండగా నిలుస్తామని, పదేళ్లలో ఏమి చేయాలనీ ప్రతిపక్ష పార్టీలు మా ప్రభుత్వము గురించి మాట్లాడితే సాహించేది లేదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో శుక్రవారం రోజున జరిగిన గ్రామ సభలో పాల్గొన్నారు నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గెలిచినా నాటి నుంచి నిత్యం ప్రజల్లోనే ఉంటున్నామని, ప్రజా పాలన అందిస్తున్నామని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, పథకాలు ఈనెల 26 నుండి అమలు చేయనున్నామని అన్నారు, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే అభివృద్ధి, సంక్షేమం జోడేడ్ల మాదిరిగా ప్రజలకు అందిస్తున్నాము అని అన్నారు. నాడు ఎన్నికల హామీలలో భాగంగా ఆరు గ్యారెంటీలను ప్రజలకు ఇచ్చిన మాదిరిగానే ఇప్పటికే ఉచితంగా మహిళలకు బస్ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ పంపిణి, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు అమలులో ఉన్నాయని గుర్తు చేశారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామంలో కానీ, పట్టణం కానీ లేదు అని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రేషన్ కార్డుల పంపిణీ జరిగిందని విషయాన్ని గుర్తు చేశారు, నిజమైన అర్హులకు తప్పకుండ పథకాలు అమలు జరుగుతాయాని, ప్రతిపక్ష పార్టీలు గొడవలు చేయాలనీ చూస్తున్నారని ప్రజలే వాళ్ళకి సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. అర్హులకు పేరు నమోదు కాకుంటే ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు ఈ ప్రక్రియ నిరంతరం అని గుర్తు చేశారు. గడిచిన పదేళ్ల కాలంలో గత పాలకులు కొత్త రేషన్ కార్డు కానీ, కొత్త ఇండ్లు కానీ ఇచ్చిన దాఖలాలు లేవు కానీ ఇప్పుడు మాత్రం నక్క జిత్తులుగా నాటకాలు వేస్తూ ప్రజలకు అబద్ధపు మాటలు చెపుతున్నారు అని మండిపడ్డారు. వారి మాటలకు నియోజకవర్గ పరిధిలోని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పై నియమాలు పాటించాలి





## -అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి

## విద్యార్థులకు కు రోడ్ సేఫ్టీ భద్రత పై అవగాహనా

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి 24,మేజర్ న్యూస్ (సూర్య ):ప్రతి ఒక్కరు ట్రాఫిక్ పై నియమాలు పాటించాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలుల కళాశాల మహబూబాబాద్ విద్యార్థులకు కు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు...ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ వెంకట్ రెడ్డి , అన్నారు.. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కాదు ప్రజా నిర్బంధ పాలనబి ఆర్ ఎస్ పార్టి జిల్లా నేత చల్లా వెంకటేశ్వర్ రెడ్డి



హసన్పర్తి, జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య).కాంగ్రెస్ పార్టీ గొప్పగా చెప్పుకునే ప్రజా పాలన పట్ల ప్రజలు ఎక్కడ చూసిన ఆగ్రహం గా ఉన్నారని ఇది ప్రజా పాలన కాదు ప్రజా నిర్బంధ పాలన చేస్తున్నదని జిల్లా బి ఆర్ ఎస్ నేత వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తు పాలన చేయడం సరి కాదని ఇంత కు ముందే ప్రజా పాలన లో అందరు అన్ని పథకాలకు దరఖాస్తు చేశారని మళ్ళీ ఇప్పుడు గ్రామ, వార్డు, సభల పేరిట రాజకీయాలు చేయడం రాన్నున స్థానిక సంస్థ ల ఎన్నికల కోసమే నని ప్రజలకు అర్ధమవుతన్నదని అన్నారు. అర్హులైన పేదలందరికీ పథకాలు అందేల చూసే బాధ్యత అధికారుల పై ప్రభుత్వం మీద వున్నదని దరఖాస్తుల పేరు తొ డైవర్షన్ రాజకీయాలు మానుకొని ప్రజా పాలన పై దృష్టి సారించాలని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయం లో కేసీఆర్ గారి నాయకత్వం లో సబ్బండ వర్గాలకు న్యాయం జరిగిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలకు జరిగింది ఏమి లేదని అన్నారు. ప్రజా పాలన తీరు పై ప్రజలకు నమ్మకం లేకనే గ్రామ, వార్డు, సభల్లో ప్రజలు అధికారులను, నాయకులను, నిలదిస్తున్నారని అన్నారు. పోలీస్ నిర్బంధం లో ప్రజా పాలన సాగుతున్నదని ప్రశిస్తున్న ప్రజలను పోలీసుల తో ప్రభుత్వం అడ్డు కోవడం మంచి పద్దతి కాదని ప్రజల వినతుల ను గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.ప్రజా శ్రేయస్సు కోసం పోరాడుతున్న బి ఆర్ ఎస్ పార్టి నాయకుల పై కేసులు పెట్టడం మానుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయలేక ప్రజలను తప్పు దోవ పట్టించడానికి ఈ ప్రజా పాలన పేరు తొ సభలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇప్పటి కైన ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలని చల్లా వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రజా పాలన గ్రామసభలో స్వల్ప వివాదం



తరిగొప్పుల జనవరి 24 మేజర్ న్యూస్ (సూర్య)తరిగొప్పుల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు కార్యక్రమానికి తహసిల్దార్ నాగేశ్వర చారి ఆర్ ఐ రవీందర్ వ్యవసాయ శాఖ అధికారి ఎంపీ ఓ మాలతి, అధికారులు పాల్గొని లబ్ధిదారుల పేర్లు చదివి వినిపిస్తుండగా ముగింపు సమయంలో గ్రామ సభలో స్వల్ప వివాదం చోటుచేసుకుంది అధికారులు వేదికపై ఉండగా ప్రభుత్వ పథకాలు లబ్ధిదారుల విషయంలో అధికారులు కావాలని కొంతమంది పేర్లను నమోదు చేయలేదని అధికారులను నిలదీశారు ఇట్టి విషయంపై ప్రజలు మాట్లాడుతూ ఇంటికి వచ్చి సర్వే చేసిన జాబితాలో లీస్టు రాకపోవడం పట్ల అధికారులు తీరిపై ప్రజలు మండిపడ్డారు. తహసిల్దార్ నాగేశ్వర చారి , మరియు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జాబితాలో పేరు లేనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతిరోజు గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు అందించాలని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు నిరంతరం ఉంటాయని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని. కాంగ్రెస్ నాయకులు ప్రజలకు నచ్చ చెప్పారు ఈ కార్యక్రమంలో అర్జుల మధుసూదన్ రెడ్డి మండల అధ్యక్షులు బాలవేని యాదగిరి ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుంకర్ యాదగిరి యాదవ్ పండుగ కనకయ్య ఇంద్రారెడ్డి దామెరలుక ఎడ్ల నవీన్ కుమార్ కాంగ్రెస్ నాయకులు శివకుమార్ సంపత్ రాజు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలను అర్హులకే అందజేయాలి



శాయంపేట, జనవరి 24, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పత్తిపాక గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో అంబేద్కర్ యువజన సంఘం (ఏవైసి), అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య ( ఏబిఎస్ఎఫ్ ), బహుజన సంక్షేమ సంఘం ( బిఎస్ఎస్ ) సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అర్హులైన నిరుపేద కుటుంబాలకే అందచేయాలని ఆర్ఐ రమేష్ కన్న , ఎంపీవో రంజిత్ కుమార్ లకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏవైసి ,ఏబీ ఎస్ఎఫ్ ,బిఎస్ఎస్ సంఘాల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారంటీ పథకాలు ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు నిరుపేద ప్రజలకు చెందాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలన్నీ కూడా గ్రామంలో సర్వే చేసినటువంటి రిపోర్ట్ ఆధారంగా నిరుపేద కుటుంబాలకు చెందిన వారిని ఎంపిక చేసి వారికి లబ్ధి చేకూర్చే విధంగా చొరవ తీసుకోవాలని అధికారులను కోరారు. అధికార పార్టీ నాయకుల ప్రలోభాలకు లొంగకుండా అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేసి ఈ పథకాలు నిరుపేదలకే అందేలా కృషి చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. లేనియెడల సబ్బండ వర్గాలను ఏకం చేసుకొని ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా బహుజన సంక్షేమ సంఘం అధ్యక్షులు మొగ్గం సుమన్, ఏబిఎస్ఎఫ్ జిల్లా నాయకులు నాలికె ప్రతాప్, అంబేద్కర్ యువ జన సంఘం (ఏవైసి )అధ్యక్షులు కొంగర విజయప్రకాష్, బిఎస్ఎస్ నాయకులు బోల్లపెల్లి ప్రసాద్, నాగుల కుమారస్వామి, నాలికే రాజు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల ఎత్తిపోతల పథకం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ వరప్రదాయిని









**ఇప్పటికీ 6సార్లు అధికారులతో**
**సమీక్షా సమావేశాలు పెట్టాను**
**కాలువల నిర్మాణం, మరమ్మత్తులు చేపట్టాను**
**సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయానికి పెద్ద పీట వేస్తున్నారు**
**జనవరి 26నుండి వ్యవసాయం**
**చేసే ప్రతీ ఎకరానికి రైతు భరోసా**
**ఒక్క ఏడాదిలోనే 750కోట్ల**
**అభివృద్ధి పనులకు మంజూరు తెచ్చాను**

ధర్మసాగర్ జనవరి 24 (మేజర్ న్యూస్)ఉమ్మడి రాష్ట్రంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు వర్షాబావ ప్రాంతాలైన స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, వర్ధన్నపేట, జనగామ, ఆలేరు నియోజకవర్గాలకు సాగు నీరు అందించేందుకు దేవాదుల ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.ధర్మసాగర్ మండలం ధర్మపురం, మలక్ పల్లి గ్రామాల మధ్య ఏర్పాటు చేయనున్న మల్లన్న గండి ఎత్తిపోతల పథకం ద్వారా లిఫ్ట్ -3 పంపు హౌస్, పైప్ లైన్ నిర్మాణపనులకు ఎమ్మెల్యే శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల పథకం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ వరప్రదాయినిగా మారిందని తెలిపారు. దేవాదుల ఎత్తిపోతల పథకం లేకపోతే స్టేషన్ ఘనపూర్ ఎడారిగా మారేదని అన్నారు. గత 30ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధికి అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తున్నానని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంతో పాటు తీవ్ర వర్షబావ పరిస్థితులను ఎదుర్కొంటున్న పాలకుర్తి, వర్ధన్నపేట, జనగామ, చేర్యాల నియోజకవర్గాలకు సాగు నీరు అందించాలనే ఉద్దేశ్యంతో దేవాదుల ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టానని వెల్లడించారు. గత ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం వల్ల నియోజకవర్గంలో పూర్తిస్తాయిలో సాగు నీరు అందలేకపోయిందని అన్నారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఇప్పటికీ 6సార్లు అధికారులతో సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి కాలువల నిర్మాణం, కాలువల మరమ్మత్తు, తూములు, యూటీలు, ఓటిలు ఏర్పాటు, పంపు హౌస్ ల నిర్మాణం వంటి పనులను వేగవంతం చేసానని మరో 18నెలలో నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి గోదావరి జలాలు అందిస్తానని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఎత్తులో ఉన్న వేలేరు, ధర్మసాగర్, జఫర్ గడ్ మండలాలకు సాగు నీరు అందించాలని ఎమ్మెల్సీగా ఉన్నప్పుడే 105కోట్లతో 3లిఫ్ట్ ల ఏర్పాటుకు మంజూరు తీసుకువచ్చానని తెలిపారు. అందులో భాగంగానే నేడు లిఫ్ట్ -3 పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఈ పనులను 6నెలలో పూర్తి చేసి వానాకాలం లోగ వంగాలపల్లి, ధర్మపురం, మలక్ పల్లి, వెంకటాపూర్ గ్రామాల చెరువులు నింపి పంట పొలాలకు గోదావరి జలాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అయితే దీనికి రైతుల సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. ఒక్క ఏడాదిలోనే 25లక్షల మందికి 21వేల కోట్ల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. రైతులను ప్రోత్సాహించాలని సన్నాలకు 500బోనస్ ఇచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. జనవరి 26నుండి వ్యవసాయం చేసే ప్రతీ ఎకరానికి రైతు భరోసా అందించనున్నట్లు ఆయన తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు నాపై నమ్మకంతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారని ప్రజలకు ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని నెరవేర్చే బాధ్యత నాదని అన్నారు. ఒక్క ఏడాదిలోనే 750 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు మంజూరు తీసుకువచ్చానని పేర్కొన్నారు. గత పాలకులు అవినీతి, అక్రమాలకు నియోజకవర్గాన్ని అడ్డాగా మార్చారాని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా అమ్ముకున్నారని ఆరోపించారు. అభివృద్ధికి అడ్డం పడేవారిని, అవినీతికి పాల్పడేవారిని దూరం పెట్టాలని సూచించారు. నీతి నిజాయితీతో పని చేస్తనే తప్పు అవినీతికి పాల్పడనని అలాంటి వారిని ప్రోత్సాహించానని వెల్లడించారు. నాకు దేనిమీద ఆశలేదని నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం, పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ద్యేయంగా పని చేస్తున్నానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్ ఇ రంజిత్ రెడ్డి,ఈఈ ప్రవీణ్, డిఈ శ్రీకాంత్ జే ఈ లు కమలాకర్, శ్రీకాంత్, ఎంపీడీవో అనిల్ కుమార్ లతోపాటు వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు వరుసగా గొట్టం రావయ్య, రమేష్ , మంద ఆరోగ్యం, భీమ్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, యాకూబు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ"

## సంవిధాన్ గౌరవ్ అభియాన్" కార్యక్రమం



హసన్పర్తి, జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య).భారతీయ జనతా పార్టీ హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి శుక్రవారం ఆధ్వర్యంలో జరిగిన "సంవిధాన్ గౌరవ్ అభియాన్" కార్యక్రమం లో భాగంగా రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని హసన్ పర్తి లో వున్న అంబేద్కర్ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి పూలమాలవేసి అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ..రాజ్యాంగాన్ని సామాన్యమైన ప్రజలకు తెలియజేసేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నోసార్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అవమానించి రెండుసార్లు పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోవడానికి కాంగ్రెస్ ప్రత్యక్ష పాత్ర పోషించింది. అంబేద్కర్ గారికి భారతరత్న ఇవ్వడానికి కూడా ఇష్టపడని కాంగ్రెస్. 60 ఏళ్ల పాలనలో 60 కి పైన రాజ్యాంగ సవరణలను చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు అన్నారు. రాజ్యాంగాన్ని, డాక్టర్ అంబేద్కర్ గారిని గౌరవించింది బిజెపి పార్టీ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లిరామచంద్రారెడ్డి, మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పెద్ది మహేందర్ రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్స్ దాసరి రాజు, మేకల హరిశంకర్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెద్ది కిషన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గుర్రాల చంద్రమౌళి, ఎర్రగట్టు దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పరులపల్లి రాజకుమార్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు దాది మధుసూదన్, గంట సత్యం, వెంగళ శ్రీనివాస్, ఉప్పుల సురేందర్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు కుంభకర్ సాయి, మారం కుమారస్వామి, మారం రాజేష్, శంకర్, మహేందర్, యటకల రమేష్, పిట్టల రవీందర్, బతిని సుమన్, తాళ్ళపల్లి సంపత్, చౌక్కా%శీ% మహేందర్, రామిశెట్టి అశోక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజల కడుపు నింపడమే

# కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం-ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్






### ఏఎంసి మార్కెట్ లో 5 రూపాయల భోజన కేంద్రం

### మరియు మిర్చి కొనుగోలు ప్రారంభోత్సవ కార్యక్రములో

### పాల్గొన్న ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్

### ఎమ్మెల్యే డా మురళీ నాయక్

మహబూబాబాద్ టౌన్, జనవరి 24, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం రోజున సద్దిమూట పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఐదురూపాల భోజనాన్ని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ , మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్ ,డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి. ప్రారంభించారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. మురళి నాయక్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని పేద ప్రజల కడుపు నింపడమే రేవంత్ సర్కార్ ధ్యేయమని మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ అన్నారు.

అంతేకాకుండా గత ప్రభుత్వ హయాంలో మహబూబాద్ వ్యవసాయ మార్కెట్లో రైతుల గురించి గానీ పేద ప్రజల గురించి ఎవరు ఆలోచన చేయలేదు.

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ నీ పట్టించుకున్న పాపాన పోలేదు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ లో పేద రైతుల కడుపు నింపడం కోసం ఐదురుపాల భోజనం అందించాలని వ్యవసాయ మార్కెట్ లో సద్దిమూట పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది.అని దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ కోరారు.

# కాజిపేట్ అంబేద్కర్ నగర్ లో కాలనీ వాసుల ఆధ్వర్యంలో

# మాదిగ మహాజనుల వేదిక డప్పు చాటింపు




కాజీపేట జనవరి 24 మేజర్ న్యూస్ (సూర్య) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) అధినేత మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమన్ని జయప్రదం చేయాలని ఖాజీపేట లోని 63వ డివిజన్ అంబేద్కర్ నగర్ లో మాదిగ మహాజనుల వేదిక తరుపున డప్పు చాటింపు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాదిగ మహాజనుల వేదిక నిర్వాహకులు గబ్బేట శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ ముందుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నాయకులకు ధన్యవాదములు తెలియజేస్తూ.., గత ముప్పై సంవత్సరాల నుండి మన మాదిగ జాతి ముద్దుబిడ్డ మంద కృష్ణ మాదిగ ఎన్నో పోరాటాలు చేసి ఏ.బీ.సీ.డీ వర్గీకరణ సాధించిన వీరుడు అని, అలాగే సాధించిన వర్గీకరణ కు కొందరు దీన్ని ఆపడానికి ప్రయత్నం చేస్తున్న సందర్భంగా 2025 ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ అలాగే ఏబీసీడీ వర్గీకరణ న్యాయభద్ధమైనదని, వివిధ కుల సంఘాల నాయకులు మద్దతు తెలుపుచున్నారని, మన కాలనీ వాసులందరు ఫిబ్రవరి 7న డప్పు చేతబట్టి హైదరాబాద్ కు తరలివెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ మహాజనుల వేదిక పక్షాన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాదిగ మహాజనుల వేదిక నాయకులు బొల్లె కుమార్, ఆరూరి సాంబయ్య, ఇమ్మడి రవి, బొడ్డు దేవయ్య, రామగిరి శ్రీనివాస్, బొడ్డు సదా, నల్ల వెంకటస్వామి, మంద శ్రీనివాస్, చిట్యాల మహేష్, ఇసంపెల్లి కరుణాకర్, సిరిపాక మోజెస్, అంబలా శ్రీనివాస్, సి కుమార్, యూ. విగ్నేష్, హెచ్ అరుణ్, ఎమ్. సన్నీ, గొర్రె నాగరాజు, జన్ను శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లో ఉపాధి హామీ పని చేసిన ప్రతి ఒక్కరికి అర్హత కల్పించాలి

### ఆరోగ్యరీత్యా పనిచేయని వారికీ కూడా అర్హులుగా

### ప్రకటించాలి

### బిఎస్ఎస్ వ్యవస్థాపకులు క్రాంతి కుమార్

శాయంపేట,జనవరి 24, మేజర్ న్యూస్ సూర్య : శాయంపేట మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో 2023 24 వ సంవత్సరంలో పనిచేసిన కూలీలకు మాత్రమే సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని ప్రకటించారని,ఇట్టి నిబంధనలను ఎత్తివేయాలని స్థానిక ఎంపీడీవో ఫణి చంద్రకు బిఎస్ఎస్ వ్యవస్థాపకులు మారేపల్లి కాంత్ కుమార్ వినతి పత్రం అందజేశారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పెట్టిన నిబంధనలకు 2023-24 వ సంవత్సరంలో అనారోగ్య రీత్యా, వ్యక్తిగత కారణాలతో పనిచేయని వారు ఉన్నారని, నిబంధనలు పెట్టడం వల్ల కొంతమందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందని అన్నారు. సంవత్సరాల తరబడి ఉపాధి హామీ పనిచేసి వర్తిస్తుంది, ఇంతకాలం పని చేసిన వారికి ఈ పథకం వర్తించకపోవడం అనేకమంది కూలీలకు బాధ కలిగించే విషయంఅని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం ఇట్టి నిబంధన పై పునరాలోచించి ఈ ఆర్థిక సంవత్సరం గడువును ఎత్తివేసి ఉపాధి పని చేసిన ప్రతి ఒక్క కూలికి సంవత్సరానికి రూ,,12,000 అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ జిల్లా నాయకులు మారపల్లి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులెవరు.. అనర్హులెవరు..?!

## నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కడియం శ్రీహరి....

### మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్, జనవరి24,మేజర్ న్యూస్(సూర్య):నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా మాజీ ఉపముఖ్యమంత్రి ,ఎమ్మెల్యే కడియం శ్రీహరి పని చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో శిరీష్ రెడ్డి మాట్లాడారు.కాలువల మరమ్మత్తులు చేయించి పంట పొలాలకు సాగు నీరందించెందుకు ఎమ్మెల్యే నిత్యం అధికారులతో రివ్యూ నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఆయన చేస్తున్న కృషి మరువలేనిదని గత పది సంవత్సరాలలో నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని అన్నారు.సంవత్సర కాలంలో 6సార్లు ఇరిగేషన్ అధికారులతో రివ్యూ చేసిన ఏకైక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని పేర్కొన్నారు.కాల్వలో గలగల నీరు పారుతుంటే రైతుల మొహాల్లో ఆనందంచూస్తున్నామని తెలిపారు.గత నాయకులు కాలువలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. 1ఎల్, 2ఎల్, 3ఎల్, 4ఎల్,5ఎల్ కాలువల ద్వారా పంటపొలాలకు సాగు నీరు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఎటువంటి స్వార్ధం లేకుండా పనిచేస్తున్న ఎమ్మెల్యే కడుయం శ్రీహరిని చూసి ఓర్వలేక బీఆర్ ఎస్ నాయకులు తమ ఉనికిని చాటుకోడానికి అవాకులు చెవాకులు పేలుతున్నారని మండిపడ్డారు.ఎవరు ఎటువంటి అసత్యపు ప్రచారం చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రె జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.నిరుపేదలజిరైతుల పక్షాన నిలబడిన ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### మనబడి పిలుస్తుంది శీర్షికకు స్పందించిన దాతలు

### 32000వేలు విలువ గల భారీ సౌండ్ సిస్టం పంపిణీ





వర్ధన్నపేట.జనవరి24(మేజర్ న్యూస్ సూర్య)వర్ధన్నపేట మండలంలోని జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి ఉన్నత పాఠశాలలో కీ.శే. గుంటి లక్ష్మి-నరసింహులు జ్ఞాపకార్ధం శ్రీ గుంటి ప్రభాకర్ 16 వేల రూపాయల అహుజా ఆమ్లిఫైర్ను మరియు 1990-91 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 16 వేల రూపాయల జెబిఎల్ లౌడ్ స్పీకర్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందానికి అందజేశారు ఈ కార్యక్రమంలో దాతలు గుంటి ప్రభాకర్, డాక్టర్ .సంకినేని వెంకట్ మాదిగ రాజబాబు, చంద్రమౌళి , మరియు బూడిద వెంకటేశ్వర్లు , దేవేందర్ రావు ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ ఉపాధ్యాయులు భూక్య హరిలాల్ వేణు కుమార్ మాధురి రఘువీర్ వెంకటస్వామి నాగరాజు మరియు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు






### రసాభాసలు, గందరగోళాల మధ్య ముగిసిన గ్రామసభలు

### అర్హులందరికీ ఇస్తామంటున్న అధికారులు

### ఆందోళనలో ప్రజలు

### కొత్తగా 5090 దరఖాస్తులు స్వీకరణ

భీమదేవరపల్లి, జనవరి 24(మేజర్ న్యూస్ సూర్య):తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న 4 పథకాల అర్హుల గుర్తింపు కోసం ఏర్పాటుచేసిన గ్రామ సభలు శుక్రవారంతో ముగిసాయి. పలు చోట్ల రసాభాసలు, గందరగోళాల మధ్య సభలు పూర్తయ్యాయి. ఎన్ని సార్లు దరఖాస్తు చేసినా తమ పేర్లు రాలేదని లబ్దిదారులు ఓవైపు ఆందోళన చెందుతుంటే.. గ్రామ సభల్లో దరఖాస్తులు ఇచ్చినా పరిశీలిస్తామని అధికారులు చెప్పుకొచ్చారు. సంవత్సర కాలం నుంచి దరఖాస్తుల పేరుతోనే కాలం వెల్లదీస్తున్నారంటూ గ్రామ సభల్లో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని తిప్పి కొడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని, రేషన్ కార్డులు నిరంతరంగా అందిస్తామని లబ్ధిదారుల గుర్తింపు కోసమే గ్రామ సభలు ఏర్పాటు చేశామని అధికారులు చెప్పుకొచ్చారు. అయితే ప్రభుత్వం అర్హుల గుర్తింపు కోసం ఏర్పాటు చేసిన గ్రామ సభలు ఉద్రిక్తంగా కొనసాగడంతో పథకాలు ఎవరికి అందుతాయోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ఈనెల 21 నుంచి 24 వరకు కొనసాగిన గ్రామసభల్లో కొత్తగా 5090 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు వెల్లడించారు. మండలంలోని 25 గ్రామాల్లో రేషన్ కార్డులు 2489, ఇందిరమ్మ ఇండ్లు 1787, రైతు భరోసా 92, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 722 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో వీరేశం తెలిపారు.

**అందరిలో టెన్షన్..**

ఈనెల 26 నుంచి లాంచనంగా ప్రారంభించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎవరెవరిని లబ్ధిదారులుగా గుర్తిస్తారో, ఎవరెవరిని రిజెక్ట్ చేస్తారో.. గ్రామసభల్లో ఎంపిక చేసే లబ్ధిదారుల జాబితాలో తమకు చోటు దక్కుతుందో లేదోనని టెన్షన్ ప్రజల్లో, రైతుల్లో ఉంది. ఇప్పటికే నిర్వహించిన గ్రామసభల్లో ముసాయిదా జాబితాను అధికారులు చదివి వినిపించారు. జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందుతున్నారు. లబ్ధిదారుల ఎంపిక చేసే క్రమంలో ప్రజలు తమపై ఎలా రియాక్ట్ అవుతారోనని అధికారులు సైతం టెన్షన్ పడుతున్నారు. అయితే అసలైన లబ్దిదారులను గుర్తించి ప్రజల మధ్యలో లబ్దిదారుల ఎంపిక చేద్దామని ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామసభలు అందుకు భిన్నంగా జరిగాయి. అర్హుల పేర్లు లిస్టులలో రాకపోవడంతో మళ్లీ దరఖాస్తులు ఇచ్చేందుకు ప్రజలంతా బారులుదీరారు. ఇందులో నుంచి ఏ ప్రాధాన్యత క్రమంలో ఇండ్లు ఇస్తారో ప్రభుత్వం స్పష్టంగా తెలియజేయలేదు. ఏది ఏమైనా పథకాల అమలు పారదర్శకంగా నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

## అర్హులైన నిరుపేదలందరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం




### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

శాయంపేట, జనవరి 24, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నిరుపేద కుటుంబాలకి అందించడమే లక్ష్యమని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని శాయంపేట పత్తిపాక, గోవిందాపూర్, కొప్పుల రాజుపల్లి సాదనపల్లి గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించగా శాయంపేట గ్రామసభలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 26 నుండి అమలు చేయబోతున్న నాలుగు సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రజా ప్రభుత్వంలో అర్హులైన లబ్దిదారులకు అందేలా చూస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని నిరుపేదలకు ఉపాధి హామీ పనికి వెళ్తుతున్న వారికి అత్మీయ భరోసా పథకం కింద సంవత్సరానికి 12 వేల రూపాయలను అందజేస్తుందని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు మంజూరి అయ్యాయని ఇల్లులేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ అత్మీయ భరోసా,రేషన్ కార్డుల జాభితాలలో పేర్లు రానివారు తమతమ గ్రామాలలో హెల్ప్ డెస్క్ వద్ద లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని గ్రామాల్లో అధికారులు అందుబాటులో ఉంటారని, మండల కేంద్రంలోని ఎంపీడివో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం ఇప్పటికే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నారాయణ, తహసిల్దార్ సత్యనారాయణ ఎంపీడీఓ ఫణిచంద్ర ఏఓ గంగా జమున ఏపీఓ అనిత తెలంగాణ రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు అడ్వైజరి మెంబర్ బాసాని చంద్రప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ సందర్భంగా వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లలో విస్తృత తనిఖీలు



కాజీపేట జనవరి 24 మేజర్ న్యూస్ (సూర్య) గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని ప్రధాన ప్రాంతాలలో భద్రత ఏర్పాట్లు చేపట్టారు. ఈ క్రమంలో వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లలో బాంబు నిర్మూలన దళం (బి డి టి) బృందం ముందస్తు తనిఖీలు నిర్వహించింది. ప్రయాణికుల సామాన్లను ఎక్స్రే మిషన్ ద్వారా పరిశీలించారు. రైల్వే ప్లాట్ఫారంలు మరియు ఇతర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సందేహాస్పద వస్తువులను బాంబ్ డిటెక్టర్, ఎక్స్రే మిషన్ల ద్వారా తనిఖీ చేశారు. ప్రయాణికుల భద్రతను నిర్ధారించడం, ఏదైనా అవాంఛనీయ సంఘటనను అడ్డుకోవడం, శాంతియుత వాతావరణాన్ని కాపాడటం, అన్ని రకాల అనుమానాస్పద వస్తువులను జాగ్రత్తగా పరిశీలించడం అలాంటివి చేశారు. ప్రజలు సహకరించడం వల్ల తనిఖీలు సజావుగా సాగాయని, గణతంత్ర దినోత్సవ సందర్భంగా అన్ని రకాలు జాగ్రత్తలు ప్రయాణికులు తీసుకోవాలని, ప్రజలను ప్రయాణికులకు సూచించారు. తమ వద్ద ఉన్న సామాన్లను స్వయంగా పరిశీలించడం, అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే రైల్వే పోస్టులు పోలీసులకు తెలియజేయాలని ప్రయాణికులకు సూచించారు.

## ప్రభుత్వ పథకాలకు నిజమైన లబ్ధిదారులనే ఎంపిక చెయ్యాలి

**- దొనకొండలో ప్రజాపాలన గ్రామ సభ**

**-దంతాలపల్లి ఎంపిడిఓ వివేక్ రామ్**



దంతాలపల్లి జనవరి24 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని దొనకొండ గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ అధికారులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వివేక్ రామ్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలు,రేషన్ కార్డులు, భూమిలేని నిరుపేదలకు ఇది ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో లబ్ధిదారుల అర్హుల లీస్టు ను గ్రామసభలో చదివి వినిపించారు,ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ది దారులకు అందేలా అధికారులు చొరవతీసుకోవాలని అన్నారు,ఎంపికలో అధికారులు పారదర్శకంగా ఎంపిక చేయాలని సూచించారుఈ కార్యక్రమంలో ఎంపీఓ అఫ్సర్ పాషా,గ్రామ స్పెషల్ అఫిసర్,ఏఈఓ మురహరి దీక్షిత్,రెవెన్యు అధికారి భాస్కర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అజయ్,ఫీల్డ్ ఆస్టెంట్ నాగయ్య,నాయకులు చొప్పరి ఉప్పలయ్యా, పొన్నం సోమయ్య,కోడి లింగయ్యా,,సత్యనారాయణ,చొప్పరి మల్లయ్య,శ్రీను,సింహాద్రి తదితరులు పాల్గొన్నారు

## పీసీసీ అధ్యక్షుని కలిసినపెరుమాండ్ల గుట్టయ్య గౌడ్



నెల్లికుదురు జనవరి 24 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని నైనాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ హైదరాబాదులోని గాంధీభవన్లో పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూఈ మధ్యకాలంలో నియామకాలు చేపట్టేతెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలలో,నామినేట్ పదవులలో స్థానం కల్పించాలనికోరడంతోసానుకూలంగా స్పందించారని తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ మీలాంటి కార్యకర్తలకుపార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారని అన్నారు.

## వినతి పత్రం అందజేత.



కురవి జనవరి 24,మేజర్ న్యూస్ (సూర్య):కురవి మండల కేంద్రంలో ఉన్నటువంటి ఎస్సీ బాలికల, ఆశ్రమ పాఠశాల బాలికల వసతిగృహాలను సమస్యలను పరిష్కరించాలని ,బస్టాండ్ లో సిసి రోడ్లు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కు ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ.. కురవి మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్ నూతన భవనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. విద్యార్థులు వుండే ఉండే అద్దె భవనం శిథిలావస్థలో ఉందని తక్షణమే వేరొక అద్దె భవనానికి మార్చాలని. ఆయన అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఆశ్రమ పాఠశాల నూతన భవనం నిర్మించారని ఇప్పుడు అది మందుబాబులకి అడ్డాలా మారిందని ఆయన అన్నారు. ఎస్సీ బాలికల ,ఆశ్రమ పాఠశాల బాలికల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని. బస్టాండ్ లోని సిసి రోడ్లు కనీస సౌకర్యాలు మరుగుదొడ్లు, మంచినీరు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్షులు కొలిపాక వీరేందర్ నాయకులు వాసు, బిక్షపతి, రోహిత్, యశ్వంత్, గణేష్, వంశీ పాల్గొన్నారు..

## పేదలకు సంక్షేమ ఫలాలు అందకుండా అడ్డుపడుతున్న బిఆర్ఎస్ పార్టీ

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ**

**బి.ఆర్.ఎస్ కు మాట్లాడే అర్హత లేదు**



వర్ధన్నపేట. జనవరి24(మేజర్ న్యూస్ సూర్యవర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో అధికారం పోయిన పేదలకు ఫలాలు అందకుండా అడ్డగింతలు చేస్తున్నదే బిఆర్ఎస్ హామీల అమలు గురించి బిఆర్ఎస్ నేతలు మాట్లాడడం సిగ్గు చేటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ విమర్శించారు. రాష్ట్రంలో ప్రజల పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ చేసిన తప్పులను సరిదిద్దే క్రమంలో ప్రజలకు సంక్షేమం అందించడంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ సభలను నిర్వహించకుండా అడ్డుపడుతుండడంపై తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వంతో పని చేయించాల్సిన ప్రతిపక్షంలో ఉండి పనులు చేస్తున్న ప్రభుత్వానికి సూచనలు ఇవ్వకుండా ప్రజల సమస్యలు చెప్పుకోకుండా గొడవలు చేస్తున్న బిఆర్ఎస్ నేతలను గ్రామాల్లో ఉరికించే పరిస్థితులు వస్తాయని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇళ్ళైన ఇవ్వని వారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంటే చూసి ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. ప్రజా క్షేత్రంలో మీరు చేస్తున్న దుశ్చర్యలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ నేతలకు తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని సత్యనారాయణ అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే అనేక సంక్షేమ పథకాలతో , ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రయత్నాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లడమే లక్ష్యంగా పని చేస్తున్న బిఆర్ఎస్ త్వరలో కనుమరుగు అవ్వడం ఖాయమని ఆయన జోస్యం చేప్పారు.

జనవరి 26 నుండి రాష్ట్రంలో నాలుగు ప్రతిష్టాత్మక హామీల అమలు చేయబోతుండడంతో బిఆర్ఎస్ పార్టీలో వణుకు మొదల్కొందని అన్నారు. ప్రజలల్లో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న మద్ధతును తట్టుకోలేకే బిఆర్ఎస్ పార్టీ కీలక నేతలు గ్రామాల్లో పథకం ప్రకారం గొడవలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలులో అలస్యానికి బిఆర్ఎస్ చేసిన అప్పులేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. వాస్తవ పరిస్థితులను ప్రజలకు అర్ధమయ్యేలా చెబుతూనే హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలే అండగా ఉండి ముందుకు నడిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ,జిల్లా నాయకుడు పోశాల వెంకన్న గౌడ్, వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం తదితరులు పాల్గొన్నారు

## ఐటీ దాడుల వల్ల సినిమా టాకిసుల పై ఎఫెక్ట్



వర్ధన్నపేట. జనవరి24(మేజర్ న్యూస్ సూర్య)తెలంగాణ చలనచిత్ర కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు పై ఐటి దాడులు జరుగుతున్న నేపథ్యంలో అతను నిర్మాతగా వహించిన చిత్రాలు సినిమా థియేటర్లలో నిలిపివేసినట్లుగా తెలుస్తోంది ఈ మేరకు వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో భారతీయ టాకీస్ లో వేయాల్సిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాను ప్రదర్శించకపోవడంతో ప్రేక్షకులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు సినిమాను ఎందుకు వేయడం లేదని ప్రశ్నించగా థియేటర్ నిర్వాహకులు అందులోని సిబ్బంది దిల్ రాజు పై ఐటి దాడులు చేస్తున్న నేపథ్యంలో పైనుంచి ఆదేశాల మేరకు సినిమా ప్రదర్శన నిలిపివేసినట్లుగా స్పష్టం చేస్తున్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి..




స్టేషన్ ఘనపూర్,జనవరి24,మేజర్ న్యూస్(సూర్య):జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకునిజనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు పరమేశ్వరి అధ్యక్షతన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మాయిలకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పరమేశ్వరి మాట్లాడుతూ 1966వ సంవత్సరంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ దేశానికి మొదటి మహిళా ప్రధానమంత్రి అయినప్పటినుంచి జనవరి 24 వ తేదీని జాతీయ బాలిక దినోత్సవంగా నిర్వహించు కుంటున్నామని పేర్కొన్నారు.ప్రతి బాలిక ఇందిరాగాంధీని స్ఫూర్తితో అన్ని రంగాల్లో రాణించాలన్నారు .మన ప్రభుత్వాలు కూడా బాలికలు వివిధ రంగాల్లో రాణించడానికి ఎన్నో అవకాశాలను కల్పిస్తున్నాయని తెలిపారు.రాతి పనిముట్ల తయారీ నుండి రాకెట్ తయారీ వరకు మహిళలు పాత్ర ఎంతో ఉందని అన్నారు. భారత దేశ మొదటి పౌరురాలు రాష్ట్రపతి కూడా ఒక మహిళేనని అన్నారు.ఈ రోజు మహిళల పాత్ర లేనిది ఏ రంగం కూడా అనుకున్న స్థాయిలో పురోగమించ లేదన్నారు. ఈనాటి బాలికలే రేపటి మహిళలని కాబట్టి ఇప్పటి నుండే మంచి ప్రణాళికలతో ముందుకు సాగాలన్నారు .బాలికల కోసమే భేటీ పడావో భేటీ బచావో అలాగే సుకన్య సమృద్ధి యోజన ,మహిళా సాధికారత వంటి కార్యక్రమాలతో ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలితకుమారి, దేవీందర్ కౌర్ ,కొల్లూరు ప్రకాశం ,కే రంజిత్ కుమార్ ,సోమరాజు , వెంకటేష్ ,శ్రీనివాస్ , వేణుగోపాల్, డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పూజారి చావుకు కారణమైన యువకుడికి జీవిత ఖైదు



వరంగల్ ప్రతినిధి జనవరి24 మేజర్ న్యూస్ (సూర్య)పూజారి పై దాడి చేసిన ఘటనలో సయ్యద్ హుస్సేన్ కు జీవిత ఖైదీ శిక్ష పండింది.వరంగల్ పోచమ్మ మైదానం దగ్గర సాయిబాబా ఆలయంలో అర్చకుడిగా పనిచేసిన సత్యనారాయణ పై 26 అక్టోబర్ 2018న దాడిలో గాయపడ్డ పూజారి సత్య నారాయణ నవంబర్ 1న చికిత్స పొందుతూ హైదరాబాదులో మృతి చెందారు.పూజరి మృతికి కారణం అయిన సయ్యద్ హుస్సేన్ కు శుక్రవారం వరంగల్ జిల్లా కోర్టు జీవిత ఖైదు విధించిం

# ఎవరి భవిష్యత్తుకు వారే నిర్మాతలు కావాలి





## విద్యార్థులకు సంస్కార వికాస శిక్షణ కార్యక్రమం

కమలాపూర్ జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య :విద్యార్థులయొక్క ఉన్నతమైన ఆలోచనలే మంచి భవిష్యత్తుకు మూలం అని హనుమకొండ సి.డబ్ల్యూ.సి.సభ్యులు మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్ అన్నారు.శుక్రవారం రోజు కమలాపూర్ లోని మహాత్మా జ్యోతీరావు పూలే బాలుర పాఠశాలలో సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఉభయ సంస్థలచే, జిల్లాకలెక్టర్, డిఇ.ఓ.,అదేశాల మేరకు విద్యార్థులకు ఏర్పాటుచేసిన సంస్కార వికాస శిక్షణ కార్యక్రమంలో ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు.విద్యార్థులు విద్యతో పాటు సహవిద్య కార్యక్రమాలతోపాటు, ప్రయోజనకరమైన ప్రతీ పనిని ప్రత్యేక శ్రద్ధతో చేయాలని, పేద కుటుంబాల నుండి వచ్చిన వారు అన్ని విధాలుగా ఉన్నతంగా ఎదగడానికి కృషిచేయాలని అన్నారు. ఎవరి భవిష్యత్తుకు వారే అసలైన నిర్మాతలని, మీ అభివృద్ధికి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం, ప్రోత్సాహాన్ని వినియోగించుకోవాలని అన్నారు. విద్యతోపాటు సాంస్కృతిక, క్రీడా నైపుణ్యాలను అలవరచుకుంటూ, సామాజిక సేవాదృక్పథం, దేశభక్తి, ఉన్నతమైన వ్యక్తిత్వముతో ఎదగాలని అన్నారు. చిన్నతనం నుండే క్రమశిక్షణతో, పట్టుదలతో నిరంతరం సవ్యమైన మార్గంలో పయనిస్తూ లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు, పెద్దల పట్ల గౌరవం, సహకారభావం కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ కార్యదర్శి తేరాల యుగంధర్ మాట్లాడుతూ, విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉంటూ కుటుంబంతో అనుబంధం పెంచుకుంటూ, విద్యతో పాటు సంస్కారాన్ని పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# ఎవరి భవిష్యత్తుకు వారే నిర్మాతలు కావాలి







## విద్యార్థులకు సంస్కార వికాస శిక్షణ కార్యక్రమం

కమలాపూర్ జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య :- విద్యార్థులయొక్క ఉన్నతమైన ఆలోచనలే మంచి భవిష్యత్తుకు మూలం అని హనుమకొండ సి.డబ్ల్యూ.సి.సభ్యులు మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్ అన్నారు.శుక్రవారం రోజు కమలాపూర్ లోని మహాత్మా జ్యోతీరావు పూలే బాలుర పాఠశాలలో సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఉభయ సంస్థలచే, జిల్లాకలెక్టర్, డిఇ.ఓ.,అదేశాల మేరకు విద్యార్థులకు ఏర్పాటుచేసిన సంస్కార వికాస శిక్షణ కార్యక్రమంలో ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు.విద్యార్థులు విద్యతో పాటు సహవిద్య కార్యక్రమాలతోపాటు, ప్రయోజనకరమైన ప్రతీ పనిని ప్రత్యేక శ్రద్ధతో చేయాలని, పేద కుటుంబాల నుండి వచ్చిన వారు అన్ని విధాలుగా ఉన్నతంగా ఎదగడానికి కృషిచేయాలని అన్నారు. ఎవరి భవిష్యత్తుకు వారే అసలైన నిర్మాతలని, మీ అభివృద్ధికి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం, ప్రోత్సాహాన్ని వినియోగించుకోవాలని అన్నారు. విద్యతోపాటు సాంస్కృతిక, క్రీడా నైపుణ్యాలను అలవరచుకుంటూ, సామాజిక సేవాదృక్పథం, దేశభక్తి, ఉన్నతమైన వ్యక్తిత్వముతో ఎదగాలని అన్నారు. చిన్నతనం నుండే క్రమశిక్షణతో, పట్టుదలతో నిరంతరం సవ్యమైన మార్గంలో పయనిస్తూ లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు, పెద్దల పట్ల గౌరవం, సహకారభావం కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ కార్యదర్శి తేరాల యుగంధర్ మాట్లాడుతూ, విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉంటూ కుటుంబంతో అనుబంధం పెంచుకుంటూ, విద్యతో పాటు సంస్కారాన్ని పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా వెంకటేశ్వర్లు

శాయంపేట, జనవరి 24, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొప్పుల గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, వరంగల్ రూరల్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిల ఆదేశాలతో మేకల వెంకటేశ్వర్లను, ఉపాధ్యక్షులుగా మామిడి శంకర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి తెలిపారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొప్పుల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ బలోపేతానికి గ్రామ కమిటీలద్వార పార్టీ బలోపేతానికి కృషి చేసే విధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ఇది మా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాలలో కమిటీలు వేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లతా లక్ష్మారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మారేపల్లి మోహన్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మేకల శ్రీను, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి మోహినొద్దీన్,, మాజీ సర్పంచ్



అరికెళ్ల ప్రసాద్, నాయకులు కరణ్ బాబు, అట్ల రమేష్, తిరుపతి, పసిలోటి రాజయ్య, మామిడి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దొనకొండ ప్రజాపాలన గ్రామసభలో మహిళకు తీవ్ర అస్వస్థత

### - అంబులెన్సు లో ఆస్పత్రికి తరలించి గ్రామస్థులు



దంతాలపల్లిజనవరి24 (సూర్య మేజర్ న్యూస్) మండలంలోని దొనకొండ గ్రామములో శుక్రవారం జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో కార్యక్రమంలో అనుకోకుండా అస్వస్థకు గురిఅయిన కంపెల్లి మమత అనే మహిళ బీ పి తగ్గడంతో చమటలు పట్టి,ఊపిరాడక తీవ్ర అస్వస్థతకు గురి అయింది గ్రామ సభలోని స్థానిక గ్రామస్థులు,అధికారులు ఆయామంతో ఆందోళన చెందారు మహిళ కాళ్ళు చేతులును తడిమి,వైద్యం అందించడం కోసం108 అంబులెన్సు పిలిపించి స్థానిక దంతాలపల్లి ఆస్పత్రికి తరలించారు

## టీపీసీసీ సభ్యులు గుగులోతు దస్రు నాయక్ కూతురు నిశ్చితార్థానికి హాజరైన ఎమ్మెల్యే మురళి నాయక్..



కేసముద్రం,జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, కాట్రపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,టీపీసీసీ మాజీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, సునీత దంపతుల కూతురు నందిని,కృష్ణ ల నిశ్చితార్థం శుక్రవారం జరగగా మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్,డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,రోడ్ ట్రాన్స్ పోర్ట్ ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి,మార్కెట్ డైరెక్టర్లు, మహమ్మద్ అయూబ్ ఖాన్,పోకల శ్రీనివాస్ తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొని నందిని,కృష్ణ లను ఆశీర్వదించారు.

## అర్హులైన లబ్ధిదారులకే ప్రభుత్వ పథకాలు



నర్సింహులపేట, జనవరి 24సూర్య మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న నాలుగు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తొర్రూర్ ఆర్డీవో గణేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు గ్రామసభలో లబ్ధిదారుల ఎంపికకు ప్రజల నుంచి దరఖాస్తులు ముగిసాయి. శుక్రవారం మండలంలోని కొమ్ములవంచ, జగ్గు తండా, గోల్ బోడ్క తండా, పెద్దనాగరం స్టేజ్, వస్త్రం తండా, రూప్లా తండా గ్రామాల్లో గ్రామ సభలను ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, కార్యదర్శుల అధ్యక్షతన నిర్వహించారు. గ్రామసభలో రేషన్ కార్డుల కోసం, రైతు భరోసా కొసం అధికారులను ఆయా గ్రామస్తులు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సిహెచ్ నాగరాజు, ఎంపీడీవో మాధవి, ఏవో వినయ్ కుమార్, ఎంపీఓ కిన్నెర యాకయ్య, స్పెషల్ ఆఫీసర్లు, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక పాలకవర్గం వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





### పాలకవర్గ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. టిక్యాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు

వర్ధన్నపేట.జనవరి24(మేజర్ న్యూస్ సూర్య) వర్ధన్నపేట పురపాలక సంఘ వార్డు మెంబర్లుగా పదవికాలం విజయవంతంగా పూర్తి చేసుకోన్న సందర్భంగా వర్ధన్నపేట టౌన్ పురపాలక సంఘ కార్యాలయం నందు నిర్వహించిన పాలకవర్గ వీడుకోలు సమావేశం లో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు టిక్యాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నాగరాజుకి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లందరికీ శాలువాతో సత్కరించి షీల్డ్ ప్రధానం చేశారు అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట పురపాలక సంఘం కు మొట్టమొదటి పాలకవర్గంగా ఒక ప్రత్యేకతతో రాష్ట్రస్థాయిలో అవార్డు తెచ్చుకున్న గుర్తింపు సైతం వర్ధన్నపేట పాలకవర్గానికే చెందింది అని వర్ధన్నపేట గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు చేసిన రోడ్డు వెడల్పు మధ్యంతరంగా నిలిచిపోవడంతో, మున్సిపాలిటీగా ఆవిర్భవించడంతోనే మొదటి ప్రయత్నంలోనే,సాహసోపేతమైన రోడ్డు వెడల్పు కార్యక్రమం మొదలు కొని పురపాలక సంఘం నూతన భవనం నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ , దోబీ ఘాట్, తదితర అభివృద్ధి పనుల కోసం పాలకవర్గం గత ఐదు సంవత్సరాలు ఎనలేని సేవ చేశారు, వారి వీడ్కోలు సమావేశంలో పాల్గొనడం ఒకింత బాధాకరంగా ఉన్న ప్రజాస్వామ్యంలో ఐదు సంవత్సరములకు ఒకసారి రాజకీయ పదవి విరమణ పొందడం సర్వసాధారణమే, కానీ అన్ని పురపాలక సంఘంలో కంటే గొప్పగా వర్ధన్నపేట పురపాలక ఎనలేని అభివృద్ధి పనులు చేసిందని పాలకవర్గానికి ప్రత్యేకంగా కృతజ్ఞత అభివందనాలు తెలియజేశారు.. రానున్న రోజుల్లో కూడా కొత్త పాలకవర్గం ఏర్పడే వరకు పాతవాళ్ల యొక్క సలహాల సూచనలపై వర్ధన్నపేట పురపాలక సంఘంను అభివృద్ధిలో ముందుకు తీసుకుపోవడానికి వారి యొక్క సహాయ సహకారాలు కూడా తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు.

నా సొంత నిధులతో అకేరు వాగు తాత్కాలికంగా రైతులకు కోసం మరమత్తులు చేయించాను పేర్కొన్నారు వర్ధన్నపేట పురపాలక సంఘానికి అమృత్ పథకం క్రింద 34కోట్లు, తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నుంచి 4 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మన్ అంగోతు అరుణ, వైస్ చైర్మన్ కొమండ్ల ఎల్లెందర్ రెడ్డి, కౌన్సిలర్స్, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ఎమ్మార్వో, ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.....

# పురపాలక సంఘం సభ్యులను సన్మానించిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు



వర్ధన్నపేట.జనవరి24(మేజర్ న్యూస్ సూర్య) వర్ధన్నపేట పురపాలక సంఘ వార్డు కౌన్సిలర్లుగా పదవికాలం విజయవంతంగా పూర్తి చేసుకుంటున్న సందర్భంగా వర్ధన్నపేట పట్టణం పురపాలక సంఘ కార్యాలయం నందు నిర్వహించిన పాలకవర్గ వీడ్కోల సమావేశంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు అనంతరం ఎమ్మెల్యే తో కలసి రవీందర్ రావు చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లందరినీ శాలువాతో సత్కరించారు కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మన్ అంగోతు అరుణ, వైస్ చైర్మన్ కొమండ్ల ఎల్లెందర్ రెడ్డి, కౌన్సిలర్స్, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ఎమ్మార్వో, ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.....

## రేషన్ కార్డుల లిస్ట్ లో ఓ బడా లీడర్ కుటుంబ సభ్యుల పేర్లు

ఐనోవోలు.జనవరి24(మేజర్ న్యూస్ సూర్య)వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా చేపట్టిననూతన రేషన్ కార్డుల ప్రక్రియలో పేద, మధ్యతరగతి కుటుంబాలకే కాకుండా బడా లీడర్ల కుటుంబ సభ్యుల పేర్లు లిస్ట్ లో రావడం గ్రామ సభలో అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ సంఘటన హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం కేంద్రంలో చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన వ్యక్తి రాష్ట్రంలో ఓ ఉన్నతమైన పదవిలో కోనసాగుతున్నాడు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బడా లీడరు ప్రజా పాలనలో రేషన్ కార్డుల కోసం తమ కుటుంబ సభ్యుల పేర్లతో దరఖాస్తు పెట్టుకున్నట్లు తేలుస్తోంది. ఈ తరుణంలో మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆ బడా నేత కుటుంబ సభ్యుల పేర్లు రేషన్ కార్డుల లిస్ట్ లో రావడం గమనార్హం. ఏదేమైనప్పటికి ఆ బడా లీడర్ కుటుంబ సభ్యులకు రేషన్ కార్డు మంజూరు చేస్తారా లేక పరిశీలించి లిస్ట్ లో నుంచి తొలగిస్తారనేది తెలియాల్సి ఉంది.

## పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



వర్ధన్నపేట.జనవరి24(మేజర్ న్యూస్ సూర్య) వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ఐలోని మండలం నందు ఉచిత పశు వైద్య శిబిరాన్ని నరుకుడు వెంకటయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ , వర్ధన్నపేట ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ వర్ధన్నపేట మార్కెట్ పరిధిలో మూడు మండలాలు కలవని ఈ మూడు మండలాల్లో ఏదైనా ఒక గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసుకొనుటకు గాను బడ్జెట్ కెటాయించనైనదని, మిగిలిన రెండు మండలాల్లో త్వరలోనే పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని రైతులు ఇట్టి దానిని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బండి సంపత్, సభ్యులు కర్ర మాలతి, సభ్యులు మార్కెట్ సిబ్బంది మండల సత్యం, మాజి ఎంపిటిసి కాగిత ఏకాంబరం, మాజీ వార్డ్ మెంబర్,న్యాలమ్ సంపత్, మాజి వార్డ్ మెంబర్ చెవు సమయ్య, గ్రామపాటి ఉపాధ్యక్షులు బుర్ర కుమారి పిట్టల రాజు రైతులు తోటకురి సోమయ్య, పెసరి సంపత్ మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.